

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శుక్రవారం 23-01-2026 పేజీలు : 19

# విశాఖ రైల్వేలో అర్జునాస్త్రం

- విశాఖ రైల్వేలో సాంకేతిక విప్లవం
- ప్రయాణికుల భద్రతకు కొత్త అస్త్రం 'అర్జున్'
- భారతీయ రైల్వేల్లోనే తొలిసారి హ్యూమనాయిడ్ రోబో ప్రవేశం
- స్టేషన్‌లో 24 గంటల నిఘా
- ప్లాట్‌ఫామ్‌లపై నిరంతర గస్తీ
- రైల్వే భద్రతలో మార్గదర్శక అడుగు



2వ పేజీలో

# విశాఖ పోలీసుల ప్రతిభకు ఘన సత్కారం..



2లో

# మత్స్యకారులను విడిపించేందుకు రంగం సిద్ధం..

- బంగ్లాదేశ్ లో జైల్లో ఉన్న మత్స్యకారులను తీసుకొచ్చేందుకు చర్యలు
- 29న భారత్ కు మత్స్యకారులు తిరిగిరాక
- ఆంధ్రతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు కూడా తిరిగి వచ్చే అవకాశం
- చట్టపరంగా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి



6వ పేజీలో

# కుప్పకూలిన జీవీఎంసీ ఎస్ఈ గోవిందరావు..

- గాజువాక జోన్ సమీక్ష సమావేశంలో ఘటన
- ఆసుపత్రిలో గుండెపోటుతో మృతి..

(తరువాయి 2వ పేజీలో)




విశాఖపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్:జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో




# పద్మనాభం లో వైకాపా జోష్..

- విస్తృతస్థాయి మండల సమావేశం భారీగా హాజరైన శ్రేణులు
- ఒక్కసారిగా మారిన మార్పు..
- గత మనం ప్రభుత్వం పేదల ప్రభుత్వం..



భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త చిన్న శ్రీను

3వ పేజీలో

# పెందుర్తి లో డ్రగ్స్ కలకలం..!

- పెందుర్తి పోలీసులు టాస్క్ ఫోర్స్ జాయింట్ ఆపరేషన్
- స్మశానం వద్ద అక్రమ రవాణా గుట్ట రట్టు



6వ పేజీలో

# విశాఖ పోలీసుల ప్రతిభకు ఘన సత్కారం..

**• 2025 సంవత్సరానికి ఉత్తమ పనితీరు పురస్కారాల ప్రదానం • సిబ్బందిలో కొత్త ఉత్సాహం నింపిన సీపీ శంఖబ్రత బాగ్చి • కేసుల్లో పురోగతి సాధించిన అధికారులకు గుర్తింపు**

**(విశాఖపట్నం, మేజర్ న్యూస్)**

నగర పోలీస్ శాఖలో విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ప్రోత్సహించే దిశగా విశాఖపట్నం నగర పోలీస్ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. 2025 సంవత్సరానికి గాను "వార్షిక ఉత్తమ పనితీరు పురస్కారాలను" నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్, బుధవారం నిర్వహించిన క్రైమ్ సమీక్ష సమావేశంలో అధికారికంగా అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, దర్యాప్తు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రత వంటి విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన వారిని ఈ పురస్కారాల ద్వారా సత్కరించారు. సీపీ స్వయంగా అవార్డులు అందజేయడం సిబ్బందిలో మరింత ఉత్సాహం నింపింది. శాంతిభద్రతల విభాగంలో పి.ఎమ్ పాలెం అగ్రస్థానం ఉత్తమ శాంతిభద్రతల పోలీస్ స్టేషన్‌గా పి.ఎమ్ పాలెం పోలీస్ స్టేషన్ ఎంపికైంది.సీఐ జి. బాలకృష్ణ ప్రథమ బహుమతి సాధించగా, పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు చెందిన సీఐ కె. సతీష్ కుమార్ రన్నరప్‌గా నిలిచారు. ప్రజా శాంతి పరిరక్షణలో వీరి కృషిని సీపీ ప్రత్యేకంగా ప్రశంసించారు. నేర పరిశోధనలో పెందుర్తి ప్రతిభ ఉత్తమ నేర పరిశోధన విభాగంగా పెందుర్తి పోలీస్ స్టేషన్?కు చెందిన క్రైమ్ ఎస్ఐ డి. సూరిబాబు ఎంపికయ్యారు. గాజువాక పోలీస్ స్టేషన్‌కు చెందిన క్రైమ్ సీఐ కె. శ్రీనివాసరావు ద్వితీయ స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకున్నారు. ట్రాఫిక్ విభాగంలో విశేష ప్రతిభ ట్రాఫిక్ విభాగంలో దువ్వాడ ఎస్ ఐ లింగం దొర ఉత్తమ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అవార్డును కైవసం చేసుకున్నారు. ట్రాఫిక్ నిర్వహణలో గాజువాకకు చెందిన షేక్ హుస్సేన్ విశేష ప్రతిభ కనబరిచి ప్రశంసలు పొందారు. ఉత్తమ ట్రాఫిక్ నిర్వహణ అవార్డులో గాజువాక ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్ షేక్ హుస్సేన్ ప్రథమ స్థానంలో నిలవగా, వెస్ట్ ట్రాఫిక్ సర్కిల్‌కు చెందిన సీఐ కె. సురేష్ రన్నరప్‌గా ఎంపికయ్యారు. దర్యాప్తులో ప్రతిభావంతులకు గుర్తింపు ఉత్తమ దర్యాప్తు అధికారి విభాగంలో గాజువాక ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్ షేక్ హుస్సేన్ మొదటి స్థానాన్ని దక్కించుకోగా, పెందుర్తి



క్రైమ్ ఎస్?ఐ డి. సూరిబాబు రెండో స్థానంలో నిలిచారు.ఉత్తమ సహాయక దర్యాప్తు అధికారి విభాగంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్?కు చెందిన ఎం.వి. సత్యనారాయణ (కానిస్టేబుల్) ఎంపికయ్యారు. ఉత్తమ హోం గార్డుగా ఎన్. సాయి శ్రీనివాస్ ఎంపికై అభినందనలు అందుకున్నారు.కోర్టు వ్యవహారాల్లో నైపుణ్యంకోర్టు నిర్వహణ, అభియోగ విభాగంలో భీమునిపట్నం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. అవతారం ప్రథమ బహుమతి సాధించగా, గాజువాకకు చెందిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. వాణి రన్నరప్?గా నిలిచారు.భద్రతా నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు ఉత్తమ భద్రతా నిర్వహణ విభాగంలో పి.ఎస్.ఓ వై. నూకరాజు ప్రథమ బహుమతి సాధించగా, ప్రత్యేక విధుల బృందానికి చెందిన మొహమ్మద్ యాసిన్ అలీ రన్నరప్‌గా ఎంపికయ్యారు. హోం గార్డులు, మహిళా పోలీసులకు గౌరవం ఉత్తమ హోం గార్డు అవార్డును సైబర్ క్రైమ్‌కు చెందిన ఎన్. సాయి శ్రీనివాస్ గెలుచుకోగా, న్యూ పోర్టు పోలీస్ స్టేషన్?కు చెందిన కె. అమ్మోరు రన్నరప్‌గా నిలిచారు. ఉత్తమ మహిళా పోలీసు అవార్డుకు తృతీయ పట్టణ పోలీస్ స్టేషన్‌కు చెందిన వెంకట శ్రీలక్ష్మి తారాడ ఎంపికై ప్రత్యేక అభినందనలు అందుకున్నారు. సిబ్బందికి సీపీ ప్రశంసలు ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, ప్రజల భద్రతే లక్ష్యంగా అంకితభావంతో పనిచేసే సిబ్బంది వల్లే నగరంలో శాంతిభద్రతలు పటిష్టంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి పురస్కారాలు అందించడం ద్వారా మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు సిబ్బంది ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అవార్డులు అందుకున్న అధికారులు, సిబ్బంది సీపీ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత బాధ్యతతో విధులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# విశాఖ రైల్వే లో అర్జునాస్త్రం



**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

ప్రయాణికుల భద్రత, సేవలు, సౌకర్యాల బలోపేతానికి దిశగా తూర్పు తీర రైల్వే వాల్తేర్ విభాగం చరిత్రాత్మక ముందడుగు వేసింది. భారతీయ రైల్వేల్లో ఇదే తొలిసారి. విశాఖపట్నం రైల్వే స్టేషన్?లో హ్యూమనాయిడ్ రోబో 'అర్జున్'ను రైల్వే రక్షణ దళం ఆధ్వర్యంలో ప్రవేశపెట్టింది. రైల్వే భద్రతా వ్యవస్థలో ఆధునిక సాంకేతికతను మేళవించిన ఈ చర్యతో ప్రయాణికులకు మరింత సురక్షితమైన వాతావరణం అందనుంది. స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రైల్వే రక్షణ దళం ఉన్నతాధికారి అలోక్ బోహ్రా, విభాగీయ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా చేతుల మీదుగా హ్యూమనాయిడ్ రోబోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ విభాగీయ భద్రతాధికారి ఏ.కె.దూబేతో పాటు ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. స్వదేశీ సాంకేతికతకు ప్రతీక పూర్తిగా విశాఖపట్నంలోనే రూపకల్పన చేసి అభివృద్ధి చేసిన 'అర్జున్' స్వదేశీ ఆవిష్కరణలకు నిదర్శనంగా నిలిచింది. ఏడాది కాలానికి పైగా సాగిన కృషితో ఏ.కె.దూబే నేతృత్వంలోని బృందం ఈ హ్యూమనాయిడ్ రోబోను సిద్ధం చేసింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ రోబో రైల్వే భద్రతలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది.

ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంఈ హ్యూమనాయిడ్ రోబో ప్రయాణికుల భద్రత, జనసమూహ నియంత్రణ, పరిశుభ్రత పర్యవేక్షణ, భద్రతా అవగాహన వంటి అనేక విభాగాల్లో రైల్వే రక్షణ దళానికి తోడ్పడనుంది. మానవశక్తిపై భారం తగ్గిస్తూ ఇరవై నాలుగు గంటల పాటు స్టేషన్?లో అప్రమత్తంగా పనిచేసేలా దీన్ని వినియోగంలోకి తీసుకొచ్చారు. చొరబాటుదారులపై నిఘా ప్రత్యేక ముఖ గుర్తింపు విధానంతో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే సామర్థ్యం ఈ రోబోకు ఉంది. ప్రమాద సూచనలను తక్షణమే నియంత్రణ కేంద్రానికి పంపించి వేగవంతమైన చర్యలకు అవకాశం కల్పిస్తుంది. దీని ద్వారా భద్రతా వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. జనసమూహ నియంత్రణలో కీలక పాత్ర స్టేషన్?లో ప్రయాణికుల రద్దీని నిరంతరం గమనిస్తూ అధిక జనసాంద్రత ఏర్పడిన ప్రాంతాలను గుర్తిస్తుంది. రద్దీని తగ్గించే చర్యలపై భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రమాదాలను నివారించడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. బహుభాషా ప్రకటనలు, సహాయక సేవలు ప్రయాణికులకు అవసరమైన సమాచారాన్ని తెలుగు, హిందీ భాషల్లో ప్రకటిస్తూ రద్దీ సమయాల్లో సమర్థవంతమైన మార్గనిర్దేశం చేస్తుంది. స్నేహపూర్వక సంజ్ఞలతో ప్రయాణికులతో సంభాషిస్తూ అవసరమైన సమాచారం అందించడం ద్వారా ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంచుతుంది. నిరంతర గస్తీ, అగ్ని హెచ్చరికలు ముందుగా నిర్ణయించిన మార్గాల్లో ప్లాట్?ఫామ్?లపై నిరంతరం గస్తీ నిర్వహించే సామర్థ్యం ఈ రోబోకు ఉంది. అగ్ని ప్రమాదాలు లేదా పొగను ముందుగానే గుర్తించి హెచ్చరికలు జారీ చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనకు ఇది దోహదపడుతుంది. రైల్వే భద్రతలో మార్గదర్శక అడుగు రైల్వే భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరచే దిశగా 'అర్జున్' రోబో ప్రవేశం ఒక మార్గదర్శక చర్యగా అధికారులు పేర్కొన్నారు. సురక్షితమైన, భద్రమైన, ప్రయాణికులకు అనుకూలమైన రైల్వే వ్యవస్థ నిర్మాణానికి భారతీయ రైల్వే నిరంతరం కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు.

## కుప్పకూలిన జీవీఎంసీ ఎస్ ఈ గోవిందరావు..

మొదటిపేజీ తరువాయి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ పాల్గొని 76వ వార్డు డంపింగ్ యార్డ్ కు తాళాలు వేస్తే ఏం చేస్తున్నారని గట్టిగా ఎస్ ఈ నీ ప్రశ్నించడంతో ఒక్కసారిగా వణికిపోయిన గోవిందరావు కుప్పకూలిపోయారు. ప్రజాప్రతినిధులు అధికారులను అధిక ఒత్తిడికి గురిచేసి, ఇలా గుండెపోటులకు కారణంగా మారిపోతున్నారని కుటుంబ సభ్యులు సహసర ఉద్యోగులు ఆరోపించారు. తక్షణమే ఆయన్ను ఉద్యోగులు గాజువాకలోని ఓ ఆస్పత్రికి తరలించారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆస్పత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఇంతలోనే తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గుండెపోటుతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు. జీవీఎంసీలో మెకానికల్ విభాగం, గాజువాక జోన్ పబ్లిక్ వర్క్స్ యస్ ఈ గా విధులు నిర్వహిస్తున్న గోవిందరావు అకాల మరణం పై సహచర ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. విధులు పట్ల తీవ్ర ఒత్తిడి కారణంగానే గోవిందరావు గుండుపోటుకు గురయ్యాడని సహచర ఉద్యోగులు ఇంజనీర్లు చర్చించుకుంటున్నారు. త్వరలోనే ఆయనకు చీఫ్ ఇంజనీర్ పదోన్నతి కూడా లభించునుంది. ఇంతలోనే ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులను తీవ్రంగా కలచీ వేసింది. సౌమ్యుడిగా నిజాయితీపరుడుగా పనిచేసే అధికారికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే , మా పరిస్థితి ఏంటి అని జీవీఎంసీలో అనేకమంది అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అప్పుగర్ లో అగ్ని ప్రమాదం

**ఎంవీపీ, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఎంవీపీ కాలనీ అప్పుఘర్ లో అగ్నిప్రమాదం సంభవించింది. 3 రోజులుగా కరెంట్ లేకపోవడంతో ఇంట్లో ఉన్న బాలుడు మహితసింగ్ కొవ్వొత్తి వెలిగించాడు. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోయింది. కొంత నగదు





కూడా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు.

# నేడు వైయస్సార్సీపి విస్తృతస్థాయి సమావేశం

**ఆనందపురం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండల వైఎసర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశం జనవరి 23వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రారంభమ వుతుందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి భీమిలి నియోజకవర్గ సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన శ్రీను) ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మండల స్థాయిలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు



పేర్కొన్నారు. ఆనంద పురం మండలానికి చెందిన జడ్పిటిసిలు ఎంపీపీలు. ఎంపీటీసీలు. ప్రెసిడెం ట్లు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఈ సమావేశానికి హాజరై ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు బంక సత్యం కోరారు.

# చరవాణి తస్కరించిన ఇద్దరు నిందితుల అరెస్ట్

## చరవాణి బాధితునికి అందచేసిన క్రైమ్ ఎస్.ఐ. సూర్య ప్రకాష్



**విశాఖపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఫోన్ మాట్లాడుతూ వెళు _న్న వ్యక్తి వద్ద వెనుక నుంచి వచ్చి చరవాణి తస్కరించిన ఇద్దరు నిందితులను పీ.ఎం.పాలెం క్రైమ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.

వారి వద్ద నుంచి ఫోన్?ను స్వాధీనం చేసుకుని బాధితుడికి అందజేశారు. జనవరి 12వ తేదీన మైలపల్లి సాగర్ అనే వ్యక్తి ఫోన్ మాట్లాడుతూ మారికవలస జంక్షన్ వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు సాగర్ చేతిలోని చరవానిని తస్కరించి పారిపోయారు. బాధితుడు పీ.ఎం.పాలెం పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. నార్త్ సబ్ డివిజన్ క్రైమ్ సి.ఐ. బి.ఎస్.ఎస్. ప్రకాష్ పర్యవేక్షణలో క్రైమ్ ఎస్.ఐ. సూర్య ప్రకాష్ తన బృందంతో కలిసి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితులను గాలించిన పోలీసులు, మధురవాడ పరిధిలో వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారు మారికవలసకు చెందిన ఉప్పు ఆదర్శ్, తగరపువలసకు చెందిన తెడ్లాపు శ్యామ్ గా గుర్తించారు. నిందితుల నుంచి దొంగిలించిన చరవానిని స్వాధీనం చేసుకున్న పోలీసులు, దానిని బాధితుడు సాగర్?కు అందజేశారు. నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# వరుస దొంగతనాలకు పాల్పడిన వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం




**విశాఖపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్:** పీ.ఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు టేకుపూడి కనకరాజు (21) పాల్పడుతున్నాడు. దొంగతనాలు చేస్తున్న టేకుపూడి కనకరాజు (21) అనే నిందితుడికి భీమిలి 16వ ఎం ఎం న్యాయస్థానం మెజిస్ట్రేట్ స్వాతి భవాని రెండేళ్ల జైలు శిక్ష మరియు రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ గురువారం తీర్పునిచ్చారు. పోలీసులు తెలిపిన ప్రకారం టేకుపూడి కనకరాజు (21) అనే వ్యక్తి మధురవాడ మెట్ట (పాత మధురవాడ) కొమ్మాది జంక్షన్ వద్ద రెండు ఆటోలను దొంగిలించడమే కాకుండా మిథాపురి ఉడా కాలనీలోని శివాలయంలో కూడా చోరీకి పాల్పడ్డాడు. ఈఘటనలపై బాధితులు పీ.ఎం.పాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారు.? దర్యాప్తు ప్రారంభించిన పీ.ఎం.పాలెం క్రైమ్ పోలీసులు నిందితుడు కనకరాజును అదుపులోకి తీసుకుని విచారించగా ఆధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసులో వాదోపవాదనల అనంతరం న్యాయమూర్తి నిందితుడికి శిక్షను ఖరారు చేశారు.? కేసును వేగంగా ఛేదించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసినందుకు ఉన్నతాధికారులు ?పీ.ఎం.పాలెం క్రైమ్ పోలీస్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. నేరస్తులకు శిక్షపడటం వల్ల బాధితులకు న్యాయం చేకూరిందని వారు పేర్కొన్నారు.

# పద్మనాభం లో వైకాపా జోష్..

**పద్మనాభం, జనవరి 22, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ,ప్రజల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేసేందుకు వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ సమరశంఖం పూరించింది. పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణ్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల స్థాయి పార్టీ విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఉత్తరాంధ్ర రీజనల్ కో -ఆర్డినేటర్ కూరసాల కన్నబాబు, విశాఖ జిల్లా పార్టీ ఆధ్యక్షులు కేకే రాజు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, ఉత్తరాంధ్ర జోన్-కో-ఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ ప్రజా



వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో గళమెత్తాలని సూచించారు. పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, ప్రజలకు అండగా నిలవడంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా పక్షమే నని, ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేసారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను ఈ నెలలోనే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నామమాత్రంగా కాకుండా ఎంతో క్రమశిక్షణతో పూర్తిచేయాలని తెలిపారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు గ్రామ కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వాలని మండల నాయకులకు సూచించారు. క్లస్టర్ ఇంచార్జిల్ గా ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, కోరాడ లక్ష్మణరావును నియమించినట్లు తెలిపారు. వీళ్ళ ముగ్గురు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు నియమించుకోవాలని, గ్రామ కమిటీలు నియమించిన తర్వాత, కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరు కష్టపడి పార్టీని బలోపేతం చేయడం కోసం పనిచేయాలని పేర్కొన్నారు. ఇలా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను తన గుండెల్లో పెట్టుకుంటానని చిన్న శ్రీను కార్యకర్తలకు హామీ ఇచ్చారు. నియోజకవర్గ బాధ్యతలు వైయస్ జగన్మోహన్ రెడ్డి తనకు అప్పగించి సుమారు సంవత్సర కాలం పూర్తయింది అని, జగన్మోహన్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలను ఎంతో క్రమశిక్షణతో వర్తిస్తానని పేర్కొన్నారు. పార్టీ ని బలోపేతం చేయడం కోసం కష్టపడే ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన అర్ధరాత్రి, అపరాత్రి అని చూడకుండా అన్నివేళలా అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యక్రమం శ్రీ అనంత పద్మనాభ స్వామి సన్నిధిలో జరగడం ఎంతో శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమం మండల స్థాయి కార్యక్రమంలో కాకుండా జిల్లా స్థాయి కార్యక్రమంలో నిర్వహించడం చూస్తుంటే తనకు మనసుకి ఎంతో సంతృప్తినిచ్చిందని చెప్పారు. కొంతమందికి అధికారంలో ఉండటం అంటే ఇష్టం అని, ఇంకొంతమందికి జనంలో ఉండటం అంటే ఇష్టమని, అలాగే చిన్న శ్రీను కు కూడా ప్రజలలో ఉంటూ వాళ్ళ కష్ట సుఖాలలో పాలుపంచుకోవడం అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. ఈ సమావేశంలో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆమె, కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. వారసత్వం అంటే కేవలం పదవి కాదు, ప్రజల పట్ల ఉండే బాధ్యత అని ఆమె తన నడవడికతో చాటిచెప్పారు. ముఖ్యంగా యువతను రాజకీయాల్లో క్రియాశీలకం చేయడంలో సిరమ్మ కీలక పాత్ర పోషిస్తున్నారు. “నాయకుడు అంటే కార్యకర్తలతో కలిసి నడిచేవాడు” అనే సిద్ధాంతంతో ఆమె క్యాడర్?ను సిద్ధం చేస్తున్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తలకు, నాయకత్వానికి మధ్య వారధిలా నిలుస్తూ ఆమె చూపిస్తున్న చొరవ భీమిలి నియోజకవర్గ యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది.ఈ కార్యక్రమంలో ఎంపిపి కంటుబోతు రాంబాబు,విశాఖ వైస్ జెడ్పీ చైర్మన్ సుంకర గిరిబాబు,బంక సత్యం, నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, అనుబంధం విభాగాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్న ప్రసాదానికి ఏడువాక సాయం



**ఆరిలోవ, జనవరి 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,13వ వార్డు పరిధిలో గల శ్రీ ఎర్నిదుర్గానగర్ విగ్నేశ్వర సీతారామ లక్ష్మణాన్జనేయ, సాయి సహిత ఆలయంలో ప్రతీ గురువారం నిర్వహించే నారాయణ సేవా కార్యక్రమంలో భాగంగా ఐదు వారాలపాటు అన్నదాన కార్యక్రమానికి 13వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు శ్రీమహాలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్నట్లు గ్రామ సంఘ అధ్యక్షుడు పి. ఐ బాలరాజు తెలిపారు. నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి 173 మంది భక్తులు పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించినట్లు చెప్పారు. అన్నదాత సుఖీభవ అంటూ గ్రామ అధ్యక్షులు పి. ఐ బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు సహాయ సహకారాల అందిస్తున్న ఏడువాక సన్యాసిరావు దంపతులను కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్. ప్రెసిడెంట్ ఒశెట్టి సాయిగురుమూర్తి, ప్రధానకార్యదర్శి చిమ్మిలి కిరణ్, కార్యదర్శి గుర్తుర్తి శివప్రసాద్, గుబ్బల శివరాము, వెలగా వెంకట నరసింహారావు,చింతలపూడి అప్పలరాజు, సాయిసేవకులు ఒ. అప్పలరాజు, మహిళా సేవకులు తానారి పైడమ్మ, లక్కోజు ఈశ్వరమ్మ, దేవుడమ్మ, పాల్గొన్నారు.

**పాస్‌పోర్టు పోయినది**

నా పేరు కె.వి.వి. వరప్రసాద్, డోర్ నెం. 3-75/1, మోసయ్యపేట, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లాలో నివసిస్తున్నాను. నా యొక్క పాస్‌పోర్టు నెం. **P-IND-B1780779** తేదీ 12-01-2026 న అప్పన్నపాలెం గ్రామం నుండి అచ్యుతాపురం గ్రామానికి స్కూటీ వాహనంపై ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో పోయినది. వెదికిననూ కానరాలేదు. ఎవ్వరికైననూ నా పాస్‌పోర్టు దొరికిన యెడల పై చిరునామాకు తెలియజేయగలరు.

**కె.వి.వి. వరప్రసాద్, సెల్: 9849951360**




# అయోధ్య బాలరాముని సేవలో ఏపీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్

**– కుటుంబ సమేతంగా రామయ్యను దర్శించుకున్న అయ్యన్నపాత్రుడు, రఘురామకృష్ణంరాజు**



**నర్సీపట్నం, జనవరి 22 , మేజర్‌న్యూస్:** అయోధ్య ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు . గురువారం ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సమేతంగా బాలరాముడిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గురువారం ఆలయానికి చేరుకున్న స్పీకర్, డిప్యూటీ స్పీకర్లకు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన సతీమణి పద్మావతితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించగా, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కూడా తన సతీమణితో కలిసి రాముడిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ పండితులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ వారు ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు ఆచరించారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**




**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 22, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. బహుమతుల అందజేత, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, గీతాలపన, ప్రగతి నివేదిక తదితర కార్యక్రమాల ఏర్పాట్లలో అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని, క్రమశిక్షణతో నడుచుకోవాలని తెలిపారు. అధికారులు చేనేత లేదా సాంప్రదాయ వస్త్రదారణలో వేడుకలకు హాజరుకావాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.కారులు పాల్గొన్నారు.

# కోర్టు వివాదంలో ఉన్న దేవదాయ భూముల ఫల సాయం అక్రమ తరలింపు

**– చోద్యం చూస్తున్న దేవదాయ శాఖ అధికారులు –**

**దేవదాయ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు**





**దేవరాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 115 లో 23.15 సెంట్లు కోర్టు వివాదంలో ఉన్న కోట్ల రూపాయలు విలువ చేసే దేవదాయ భూముల్లో అక్రమంగా ఫలసాయం నరికి తరలించుకుపోతున్న దేవదాయశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ఫలసాయం తోలగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. మారేపల్లిలోని కోర్టు వివాదంలో ఉన్న దేవుని భూముల్లో అక్రమంగా తరలించుకుపోతున్న సరుగుడు తోటను గురువారం ఆయన పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మారేపల్లి రెవెన్యూ సర్వే నెంబరు 115 లో 23.15 సెంట్లు భూమి హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని కేసు తేలేంతవరకు ఫలసాయం తీసుకోవడానికి కవిత అగ్రిపామ్ యాజమాన్యానికి ఎటువంటి హక్కు లేదన్నారు ఫలసాయం తోలగింపును వెంటనే దేవదాయ శాఖ అధికారులు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భూములు అడ్డ గోలుగా కోనుగోలు చేసినప్పుడే దేవదాయశాఖ అధికారులు అడ్డుకున్నారని అయినప్పటికి అధికారులు కళ్ళుగప్పి భూముల్లో ఉన్నామని కోర్టును నమ్మించడం కోసం ఫలసాయం వేసి ఈ భూములపై కవిత అగ్రిపామ్ యాజమాన్యం హైకోర్టును అశ్రమించడం జరిగిందని తెలిపారు. ఈ భూములు పూర్వం మారేపల్లి గ్రామానికి చేందిన అవుగడ్డ సకూరు నాయుడు, శ్రీ రాములు వారి దేవస్థానానికి దానం చేయగా 1956లో సెటిల్మెంట్ ఫేయిర్ ఆడగంల్ లో శ్రీరాములు వారి పేరు నమోదు అయ్యిందని తెలిపారు. అదే సెటిల్మెంట్ ఫేయిర్ ఆడంగ్ ల్లో రెండవ పేరును అల్లు గౌరునాయుడు పేరు రాసుకొని తారువ గ్రామానికి చెందిన కొంతమంది అప్పటికే సిస్తులకు దున్ను కుంటున్న రైతులు 1999లో మున్సిపల్ సీవిల్ జడ్జి కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. దీంతో కోర్టు ఇండో మేంటుకు అనుకూలంగా తీర్పునివ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ రైతులు తప్పుడు రికార్డులు సృష్టించి కవిత అగ్రిపామ్ యాజమాన్యంకు అమ్మకాలు చేశారని తెలిపారు. దీనిపై సిపిఎం పార్టీ గత మూడు సంవత్సరాల నుంచి దశల వారీగా పోరాటం చేయడంతో దేవదాయ శాఖ అధికారులు స్పందించి కవిత అగ్రిపామ్ యాజమాన్యం వెంచర్ వేసిన భూములు అమ్మకాలు కోనుగోలు చెల్లుబాటు కావని ఇవీ దేవదాయశాఖకు చెందిన భూములని నిలుపుదల చేయడం జరిగిందన్నారు. దీనిపై కవిత అగ్రిపామ్ యాజమాన్యం తేదీ 10/10/2023 న (కేసు నెంబరు 26804) హైకోర్టులో పీల్ వేయడం జరిగిందని తెలిపారు. దీనిపై దేవదాయ శాఖ అధికారులు కూడా కోర్టులో కౌంటర్ వేయడం జరిగిందని, ఇప్పటికే కోర్టు పలు దఫాలు వాయిదాలు వేసిందన్నారు. ప్రస్తుతం హీరింగ్ తేదీ ఇవ్వవలసి ఉందని తెలిపారు. అయితే కవిత అగ్రిపామ్ యాజ మాన్యం హైకోర్టును ప్రభావితం చేసే విధంగా కోర్టులో పైరవీలు చేస్తు లక్షలాది రూపాయలు విలువ చేసే ఫలసాయం తీసుకుపోతున్నారని ఆరోపించారు. వెంటనే దేవ దాయశాఖ అధికారులు నిలుపుదల చేసి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే 1999లో మున్సిపల్ సీవిల్ జడ్జి కోర్టు విశాఖపట్నం వారు ఇండోమేంటుకు అనుకూలంగా తీర్పు నివ్వడం జరిగిందని తెలిపారు. అన్ని రెవెన్యూ రికార్డులోను దేవదాయ భూముల గానే నమోదు అయ్యి ఉన్నాయని తెలిపారు. హైకోర్టులో తుది తీర్పు వచ్చేంత వరకు ఈ భూములు గాని ఫలసాయంపై గాని కవిత అగ్రిఫామ్ యాజమాన్యంకు ఎటువంటి హక్కులు ఉండవని తెలిపారు. దీనిపై దేవదాయ శాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని, అన్యాక్రాంతం అవ్వకుండా రక్షణ కల్పించాలని వెంకన్న దేవదాయ శాఖ అధికారులను కోరారు. ఈ మేరకు అనకాపల్లి ఎండోమెంట్ కమిషనర్ కు వెంకన్న ఫిర్యాదు చేశారు.

# జనవరి 29,30 తేదీలలో అనకాపల్లి ఉత్సవ్ నిర్వహణ

**– అనకాపల్లి ఉత్సవాన్ని విజయవంతం చేయాలి – ఎమ్మెల్యేలు కొణతాల, పంచకర్ల, సుందరపు పిలుపు**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 22, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయకుమార్ తెలిపారు. ఈ నెల 29 మరియు 30 తేదీలలో జిల్లాలో నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవం ఏర్పాట్లపై గురువారం కలెక్టరు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఈ నెల 29 మరియు 30 తేదీలలో అనకాపల్లి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు చోట్ల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కొండకర్ల ఆవ, తిక్కవానిపాలెం, అనకాపల్లిలలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమాలలో భాగంగా కొండకర్ల ఆవ వద్ద బోటింగు మరియు జిల్లా సంస్కృతి సాంప్రదాయాలు, స్థానిక ఉత్పత్తులపై ప్రజలకు, విద్యార్థులకు సృజనాత్మకత, అవగాహన కలిగించేవిధంగా స్టాల్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిక్కవానిపాలెం వద్ద సాహస క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు పట్టణంలో కార్నివాల్, అనకాపల్లి బెల్లం మార్కెట్ యార్డు నందు ఫ్లవర్ షో, ఎన్.టి.ఆర్. స్టేడియం నందు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన, బాణాసంచా కార్యక్రమాలు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఎన్.టి.ఆర్. స్టేడియం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 29వ తేదీన సింగర్ సునీత, 30వ తేదీన రామ్ మిరియాల సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలలో కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శాసనసభ్యులు మాట్లాడుతూ అనకాపల్లి ఉత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఆర్డిఓ షేక్ ఆయిషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# పూర్వోదయ పథకం ద్వారా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

## - నాలుగు ప్రాజెక్టులకు రూ.1300 కోట్లు విడుదల - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - ఇరిగేషన్ ప్రాజెక్టులపై కలెక్టరేట్లో సమీక్ష

**విజయనగరం, జనవరి 22 (మేజర్ న్యూస్) :** పూర్వోదయ పథకం ద్వారా జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ఫ్, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు. ఈ పథకం కింద సుమారు రూ.1300 కోట్లతో నాలుగు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రణాళికను తయారు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, సాగునీటి వనరులపై కలెక్టరేట్లో గురువారం ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. తోటపల్లి, తారకరామ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, గజపతినగరం బ్రాంచ్ కెనాల్, గడిగెడ్డ, పెద్దగెడ్డ తదితర ప్రాజెక్టుల అభివృద్ధి, మరమ్మతులు, కాలువల్లో పూడిక తీత, భూ సేకరణ, పునరావాసం తదితర ప్రజా ప్రతినిధులతో కలిసి అంశాలపై చర్చించారు. ఆయా ప్రాజెక్టుల ఇంజనీర్లతో మాట్లాడి పురోగతిని తెలుసుకున్నారు. పూర్తి చేయడానికి కావాల్సిన వనరుల సమీకరణ, పనులపై చర్చించారు. ప్రాజెక్టుల పరిస్థితులను, తీసుకోవాల్సిన చర్యలను జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి వివరించారు. త్వరలో భూసేకరణ పూర్తి చేస్తామని చెప్పారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకట్రావు, కోళ్ల లలిత కుమారి, పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతిరాజు, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, డిసిఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ మాట్లాడుతూ, సాగునీటి వనరులకు సంబంధించిన వివిధ అంశాలను, సమస్యలను ప్రస్తావించారు. అనంతరం మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ పూర్వదయ పథకం ద్వారా రూ.1300 కోట్లతో తోటపల్లి, తారకరామా ప్రాజెక్టుల పెండింగ్ పనులు, గజపతినగరం బ్రాంచ్ కెనాల్, గడిగెడ్డ-చంపావతి అనుసంధాన పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సుమారు రూ.2,000 కోట్లను కేటాయించిందని తెలిపారు.





తోటపల్లి ప్రాజెక్టు ద్వారా జిల్లాలో సుమారు 80 వేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా, ప్రస్తుతం 58వేల ఎకరాలకు నీరు అందుతుందని, మిగిలిన భూములకు సాగునీరు అందించేందుకు పనులను పూర్తి చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని, ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ 18 నెలల కాలంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. అదే విధంగా జిల్లాలో సుమారు 8 వేల చెరువులు ఉన్నాయని, వీటన్నిటిని మరమ్మతులు చేయడం ద్వారా దాదాపు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద పూర్తి పారదర్శకంగా సుమారు రూ.600 కోట్ల రూపాయలతో కన్వర్జెన్సీ పనులను చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు కృషి చేశామన్నారు. ఈ 18 నెలల కాలంలో రాష్ట్రంలో సుమారు మూడు లక్షల మందికి భాగస్వామి పింఛన్లను మంజూరు చేశామని, కొత్త పింఛలను త్వరలో అందించేందుకు కార్యాచరణను రూపొందించామని తెలిపారు. ఒక్క అర్హత లేని దివ్యాంగులకు తప్ప, తమ ప్రభుత్వ హయంలా ఏ ఒక్కరికి పింఛను తొలగించలేదని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎం ఎస్ ఎం ఈ పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గుర్ల స్టీల్ పరిశ్రమ, బొబ్బిలిలో మరో కొత్త పరిశ్రమ త్వరలో ఏర్పాటు కానున్నాయని మంత్రి తెలిపారు. మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 90 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారని పేర్కొన్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి తోటపల్లి ప్రాజెక్టు ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందించనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలోని ప్రాజెక్టులన్ని కనీసం మరమ్మతులకు కూడా నోచుకోకుండా, పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యారని చెప్పారు. వాటిని పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం సహాయశక్తిలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర? మురళి, చీఫ్ ఇంజనీర్ కేవిఎన్ స్వర్ణకుమార్, సూపరింటెండెంట్ ఇంజనీర్లు పి.అప్పలనాయుడు, పి. సుధాకర్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు హెచ్ మన్మధరావు, వై గన్నిరాజు, పి.అప్పలనాయుడు, ఎం వెంకటరమణ, డిఎస్ ప్రదీప్, బి గోవిందరావు, ఏ ఉమేష్ కుమార్ పలువురు డిఈలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు నివారణకు సహకరించండి

## ఎస్ఐ సాగర్ బాబు విద్యార్థులకు పిలుపు



**తెర్లాం, జనవరి 22 మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క విద్యార్థికి చదువుతోపాటు మాదకద్రవ్యాల నివారణకు సహకరించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని ఎస్సై సాగర్ బాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పోలీస్ కార్యాలయంలో అన్ని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఎస్ఐ సాగర్ బాబు లైంగిక నేరాలు చట్టం మాదకద్రవ్యాల నివారణ తదితర అంశాల పైన వారికి అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో లైంగిక దాడులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల స్థాయిలో మాదక ద్రవ్యాలు నివారణ మరియు విద్యార్థుల సత్ప్రవర్తన కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు కోరారు. అలాగే విద్యార్థుల మానసిక ప్రవర్తన పైన చెడు అలవాట్ల పైన దృష్టి సారించి వారిని వాటికి దూరంగా ఉండేలా తయారు చేయాలని కోరారు. ముఖ్యంగా గంజాయి ధూమపానం మద్యం వంటి వాటికి సుదూరంగా ఉండేలా విద్యార్థులను తయారు చేయాలని ఆయన మరోసారి కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు మండల విద్యాశాఖ అధికారులు జే.త్రినాథ రావు ఆర్ పాపారావులు మాట్లాడుతూ విద్యార్థులలోనేర ప్రవృత్తి లేకుండా మంచి పౌరులుగా తీర్చి దిద్దెల ఉపాధ్యాయులు కృషి చేయాలని వారు సూచించారు ..కార్యక్రమంలో వారితోపాటు ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలు యొక్క ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

# కెల్లలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపడుతున్న సర్పంచ్



**గుర్ల జనవరి 22 మేజర్ న్యూస్ :** మండలంలో కెల్ల గ్రామంలో గత కొన్ని రోజులుగా ముమ్మరంగా పారి సిద్ధి పనులు చేపడుతున్నారు. కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కూలీలతో తొలగిస్తున్నారు. గ్రామంలో ఉన్న ప్రతి కాలువలో పారిశుధ్యాన్ని తొలగించే కార్యక్రమం ముమ్మరంగా చేపడుతున్నారు. తీసిన చెత్త చదరాన్ని సుదూర ప్రాంతాలకు వాహనాల ద్వారా తొలగిస్తున్నారు. అలాగే ప్రతి వీధిలో దోమల నివారణకు బ్లీచింగ్ ను కూడా జల్లుతున్నారు. పారిశుధ్య పడలను గ్రామ కార్యదర్శి గ్రామ పెద్దలు కెల్ల సురేష్త తదితరులు పర్యవేక్షణ చేస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్ ప్రతినిధి సురేష్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులంతా అపరిశుధ్యాన్ని కాలువలు వేయకుండా దూర ప్రాంతాలకు తరలించాలన్నారు.

# గ్రామ సచివాలయాల పనితీరుపై ఎంపీడీవో రామకృష్ణ ఆకస్మిక తనిఖీలు



**బాడంగి, జనవరి 22, మేజర్ న్యూస్ :** బాడంగి మండల అభివృద్ధి అధికారి ఎస్. రామకృష్ణ గురువారం గజరాయునివలస మరియు గొల్లాది గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు వివరాలు, సమయపాలన, మూమెంట్ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్, విజిటర్ రిజిస్టర్?లతో పాటు ఇతర అధికారిక రికార్డులను పరిశీలించారు. క్లస్టర్ వారీగా ప్రతి సచివాలయం ఉద్యోగి యునైటెడ్ ఫ్యామిలీ సర్వే ఎంతవరకు పూర్తి చేశారన్న అంశంపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

ఈ సర్వేకు సంబంధించి ఉద్యోగులతో పాటు గ్రామస్తుల వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా సర్వే జరుగుతున్న విధానాన్ని పరిశీలించి తగిన సూచనలు జారీ చేశారు. అక్షర సంక్రాంతి కార్యక్రమానికి సంబంధించి వాలంటీర్ రిజిస్ట్రేషన్, లెర్నర్ మ్యాపింగ్ ప్రక్రియలను పరిశీలించి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. అలాగే ఆయుష్మాన్ కేంద్రాన్ని సందర్శించి మందుల లభ్యత, రోజువారీ ఓపీ, స్టాక్ రిజిస్టర్?లను తనిఖీ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న టీకాల కార్యక్రమ వివరాలను కూడా తెలుసుకున్నారు.ఈ తనిఖీల్లో గజరాయునివలస, గొల్లాది పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాడంగి పోలమాంబ గ్రామదేవత నూతన దేవాలయ తొలి వార్షికోత్సవం



**బాడంగి, జనవరి 22 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రజలు కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లి శ్రీ పోలమాంబ గ్రామదేవత నూతన దేవాలయ తొలి వార్షికోత్సవం గురువారం బాడంగిలో ఘనంగా నిర్వహించారు. గత ఏడాది నిర్మితమైన ఈ గ్రామదేవత ఆలయానికి సంబంధించి తొలి వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజాప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పురోహితులచే ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. వార్షికోత్సవ కార్యక్రమాలు భక్తుల జయజయధ్వానాల మధ్య ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాయి.

# జోన్ల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ చేపడతాం

## జోనల్ స్థాయి సమీక్షలో మేయర్, పెందుర్తి శాసనసభ్యులు, కమిషనర్

**విశాఖపట్నం,జనవరి 22, మేజర్‌న్యూస్:** పెందుర్తి, అగనంపూడి జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక కార్యచరణ చేపట్టి ఆయా జోన్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ,పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ,జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం పెందుర్తి , అగనంపూడి జోన్ల అభివృద్ధి పనులు,వివిధ సమస్యలపై ఆయా జోన్ లకు సంబంధించిన కార్పొరేటర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం సత్యవేణి ,డివి రమణమూర్తి , జోనల్ కమిషనర్లు హెచ్ శంకరరావు, మనిషా త్రిపాటి లతో లతో కలిసి జోనల్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ అన్ని జోన్లను అభివృద్ధి పరిచయల ప్రభుత్వ సూచనల మేరకు పది జోన్లుగా పునర్వ్యస్తీకరణ చేయడం జరిగిందని పెందుర్తి , అగనంపూడి జోన్ల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు శాసనసభ్యులు కార్పొరేటర్లు సూచించిన వార్డులలో పలు సమస్యలు అభివృద్ధి పనులను పరిగణలోకి తీసుకొని కార్యాచరణ చేపడతామన్నారు పెందుర్తి, అగనంపూడి జోన్లలో రాత్రి పారిశుద్ధ్య పనులను అవసరం మేరకు ప్రారంభిస్తామన్నారు.రోడ్లు ,జంక్షన్లు ,కాలువలు ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు,




ఇంటింటికి నీటి సరఫరా కనెక్షన్లు ,కాలువలలో పూడికతీతలు, వీధిలైట్లు, పార్కులు , యాన్యుటి మోడల్ లో రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ పనులు , తదితర సమస్యలను పరిష్కరించి పెందుర్తి అగనంపూడి జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ చేపడతామని, జోన్లలో అన్ని విభాగాల లో ఖాళీలను భర్తీ చేస్తామని, డ్రైన్ క్రాసింగ్ పైపులను సర్వే నిర్వహించి పైప్ లైన్ ను సరి చేస్తామన్నారు. పలు కాలనీలలో ఆస్తి పన్నుల విధింపులకు సంబంధించి దస్తావేజు పత్రాలు లేని వారి ఆస్తులకు సంబంధించి ఎమ్మార్వో సహకారంతో ప్రక్రియ జరుపుతామన్నారు.

# ఏయూ ఉద్యోగులకు క్రీడలు నిర్వహణ



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉద్యోగులకు రిపబ్లిక్ డే పురస్కరించుకుని ఏయూ వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో వివిధ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఏయూ వ్యాయామ విద్యావిభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి తెలిపారు. గురువారం టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు బ్యాడ్మింటన్ సింగిల్. డబుల్స్ విభాగంలో నిర్వహించారు. ఈ నెల 23 అథ్లెటిక్స్ మీట్, వాలీబాల్ మెన్, 24న మహిళలకు టెన్నికాయిట్. 25న మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, విజేతలకు ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ చేతులుమీదుగా రిపబ్లిక్ డే సందర్భంగా బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు. ఏయూ పీజీ ఎగ్జామినేషన్ డీన్ ఆచార్య బి. మునిస్వామి. ఇంగ్లీషు విభాగం హెడ్, మీడియా అసోసియేట్ డీన్ ఆచార్య ఎన్. సోలమన్ బెన్నీ, ఇంటర్నేషనల్ హాస్టల్ డీన్ ఆచార్య ఎస్.ఎం యుగంధర్, ఏయూ సెక్యూరిటీ డీన్ ఆచార్య ఆషా ఇమ్మానియల్ రాజ్, రీసెర్చ్ డెవలప్ మెంట్ డీన్ ఆచార్య వి. వల్లీకుమారి తదితరులు పాలన్నారు.

# పెందుర్తి లో డ్రగ్స్ కలకలం..!

- నలుగురు యువకుల అరెస్టు చేసిన పోలీసులు
- సింథటిక్ మత్తు పదార్థాలు,మొబైల్ ఫోన్ల స్వాధీనం



**పెందుర్తి, జనవరి 22, మేజర్‌న్యూస్:** నగరంలో మత్తు పదార్ధాల నిర్మూలనకు విశాఖ పోలీసులు చేపడుతున్న చర్యల్లో భాగంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో కీలక విజయం సాధించారు. పెందుర్తి పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ తో ప్రత్యేక బృందంతో దాడి నిర్వహించి నలుగురు యువకులను అరెస్టు చేసింది.సుజాతనగర్ 80 అడుగుల రహదారి నుంచి లక్ష్మీపురం గ్రామానికి వెళ్లే మార్గంలోని స్మశానం సమీపంలో ఈ యువకులు అక్రమంగా సింథటిక్ మత్తు పదార్థాలు కలిగి ఉండి, రవాణా చేసి వినియోగించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నాలుగు ప్యాకెట్లు స్వాధీనం పట్టుబడిన నిందితుల వద్ద నుంచి ఒక్కొక్కరికి చెందిన సుమారు ఒక గ్రాము చొప్పున మొత్తం నాలుగు ప్యాకెట్ల సింథటిక్ మత్తు పదార్థాలు, పలువురు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం ప్రక్రియ మొత్తం చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా, ఉభయ పంచుల సమక్షంలో, క్లూస్ బృందం సహకారంతో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నిర్వహిస్తూ చేపట్టారు. చట్టపరమైన చర్యలు ఈ కేసులో నలుగురు నిందితులపై మత్తు పదార్థాల నియంత్రణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం వంటి నేరాలపై ఎలాంటి సడలింపులు ఉండవని పెందుర్తి పోలీసులు స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, నగరాన్ని మత్తురహితంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో ప్రజలు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.దీనితో అధికారులు పనితీరు ను సీపీ అభినందించారు.

# నేడు విద్యుతకు అంతరాయం



**ఆనందపురం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం 33/11kv గిడిజాల సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కొరకు శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం శుక్రవారం02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆపరేషన్ జోన్ 3, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.గిడిజాల, వేమ గొట్టివానిపాలెం, శొంఠ్యాం. దిబ్బడి పాలెం, దిబ్బమీద పాలెం, నీల కుండీలు,మింది వానిపాలెం, ముచ్చర్ల, చిన్న గిడిజాల ప్రాంతాల్లోనిగృహ వినియోగదారులుకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని సింహాచలం నాయుడు పేర్కొన్నారు.

# మత్స్యకారులను విడిపించేందుకు రంగం సిద్ధం..!

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**



బంగ్లాదేశ్ జైలులో మగ్గుతున్న భారతీయ జాలర్లను తిరిగి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈస్ట్ కోస్ట్ మెకానిజెడ్ ఫిషింగ్ బోర్డ్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ తెలిపారు. ఈనెల జనవరి 29న మత్స్యకారులను భారత్ కు పంపటానికి బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 23 మంది భారతీయ మత్స్యకారులు బంగ్లాదేశ్ జైలులో ఉన్న విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ అరెస్టు చేసిన 23 మంది భారతీయ మత్స్యకారులను విడుదల చేయటానికి బంగ్లాదేశ్ కేంద్ర హోం శాఖ నిర్ణయం తీసుకొని జనవరి 15న ఉత్తర్వులను విడుదల చేసిందన్నారు. బంగ్లాదేశ్ కేంద్ర హోం శాఖ నిర్ణయం ప్రకారం బంగ్లాదేశ్ లో ఉన్నటువంటి బాగరహాట్ జిల్లా కోర్టు ఈనెల జనవరి 19న మత్స్యకారులను విడుదల చేస్తూ కోర్టు ఆర్డర్ ఇచ్చిందన్నారు. అయినప్పటికీ మత్స్యకారుల విడుదలలో తదుపరి చేపట్టవలసిన చర్యలకు 7 నుంచి పది రోజులు సమయం పడుతుందన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ మన ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు తొమ్మిది మందితో సహా మిగతా 14 మంది పశ్చిమబెంగాల్ మత్స్యకారులను కూడా విడుదల చేయడానికి నిర్ణయం తీసుకుని జనవరి 29న ఆర్డర్ ఇచ్చినట్లుగా వాసుపల్లి జానకిరామ్ తెలియజేశారు. బాగరహాట్ కోర్టు ఇచ్చిన ఆర్డర్ ప్రకారం భారతీయ మత్స్యకారులు 23 మందిని విడుదల చేసి జైలు నుంచి విడుదల చేసి మోంగ్లా పోర్టులో సీజ్ చేసి, పోలీస్ కస్టడీలో ఉన్నటువంటి ఫిషింగ్ బోట్ల ద్వారా మత్స్యకారులను సముద్రం మార్గంలో తిరిగి భారతదేశానికి పంపించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. బాగారాట్ జైల్ సూపర్నెంట్ సహకారంతో సూరాడా అప్పలకొండ అనే మత్స్యకారుడికి కొడుకు పుట్టిన సమాచారాన్ని తెలియజేసి ఫోటోలు కూడా పంపించడం జరిగిందన్నారు. డిప్యూటీ హై కమిషన్ ఆఫ్ ఇండియా- కుల్నా లో విదేశాంగ శాఖ డిప్యూటీ హై కమిషనర్ తో సమావేశం అయ్యి మత్స్యకారులు విడుదలకు సంబంధించిన కోస్ట్ గార్డ్ ఉత్తర్వులను, భాగరాత్ కోర్టు ఆర్డర్ను అధికారులకు అందజేసినట్లు తెలియజేశారు.

# ముస్లిం వివాహానికి వాసుపల్లి 5000/- లు చేయూత

## - మాజీ ఎమ్మెల్యేకి శుభలేఖ అందజేసిన మహమ్మద్ నజీమ్



**అక్కయ్యపాలెం, జనవరి 22, మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గ ప్రజా బంధువు, మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ముస్లిం వివాహానికి ? 5000 /- ఆర్థిక సహాయం చేశారు. ముస్లిం వర్గానికి చెందిన మహమ్మద్ నజీమ్ తన కుమార్తె వివాహ పత్రికను 39 వ వార్డు వైసిపి అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, మైనార్టీ సోదరులతో కలిసి వాసుపల్లికి అందజేశారు. దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మైనార్టీలు వైసీపీ శ్రేణులు తన కుటుంబ సభ్యులని తన వంతు బహుమతిగా సాయం అందజేసినట్లు వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ముబసిర, హఫీజ్ దంపతుల వివాహ వేడుకకు హాజరుకావాలని కోరుతూ పెళ్లి కుమార్తె తండ్రి శుభలేఖ పత్రికను అందజేశారు. వాసుపల్లి స్పందిస్తూ తప్పకుండా హాజరవుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో స్టేట్ బీసీ సెల్ జనరల్ సెక్రటరీ లండ రమణ,జిల్లా జనరల్ సెక్రటరీ గణగాళ్ల రామరాజు,39 వ వార్డు ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, 38వ వార్డ్ ప్రెసిడెంట్ గురజారపు రవి,అరుగుల రాజు, సౌత్ ఎం సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,చేపల రాజు, చింతకాయల వాసు,ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# మా ప్రాణాలు పోయిన సరే ప్లాంటు మాత్రం పెట్టనివ్వం

**– భూగర్భ జలాలను తోడేసే పరిశ్రమలు మాకొద్దు – నగరప్పాలెం గ్రామ ప్రజల ఆందోళన – భూగర్భ జలాలు అడుగంటితే వ్యవసాయం ఎలా చేయగలం**



**రణస్థలం, జనవరి 22, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, నగరపాలెం గ్రామంలో 25 కోట్లతో నిర్మించ తలపెట్టిన రవికిరణ్ బ్రోవరైజెస్ ను వ్యతిరేకిస్తూ నగర పాలెం గ్రామ ప్రజలు గురువారం ధర్నాకు దిగారు. రవికిరణ్ బ్రేవరేజెస్ ప్లాంట్ వలన మా గ్రామ ప్రజలందరూ తీవ్రంగా నష్టపోతామని భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయం చేయలేమని, ఊరు ఊరంతా వదిలి వెళ్ళి పోయే పరిస్థితి వస్తుందని మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఉదయాన్నే ప్లాంట్ పనులు ప్రారంభించగా సమాచారం అందుకున్న గ్రామస్తులు ఫ్ల కార్డులు పట్టుకొని ధర్నాకు దిగారు. మా ప్రాణాలు పోయిన పర్వాలేదు గాని ఈ ప్లాంట్ ను పెట్టనివ్వమనీ మహిళలు ముక్తకంఠంతో శపథం చేసారు. కొంత మంది రైతులు మాట్లాడుతూ. సుమారు 100 పైన వ్యవసాయ బోర్ల ఈ ప్రాంతంలో ఉన్నాయని వాటిపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నామని, భూ గర్భ జలాలు అడుగంటితే మా పరిస్థితి అధోగతేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్ కి ఆనుకొని సుమారు 500 కుటుంబాలు జగనన్న కాలనీలో ఉంటున్నారని, వారు కూడా రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి ఎదుర్కోవలసి వస్తుందని మీడియాతో అన్నారు. గ్రామస్తుల ఆందోళనతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. జె ఆర్ పురం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.చిరంజీవి గ్రామస్తులతో మాట్లాడుతూ గతంలో కలెక్టర్ గారికి ఈ ప్లాంట్ ను వ్యతిరేకిస్తూ నగరపాలెం రైతులు ఇచ్చిన పిర్యాదు ఆధారంగా ఇంకా అధికారులు ఎంక్వైరీ రిపోర్ట్ రాలేదని, అలాగే రథ సప్తమిని దృష్టిలో పెట్టుకొని కొన్ని రోజులు సంయమనం పాటించాలని , గ్రామస్తులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

# మెరుగైన ఆరోగ్య సేవలు కల్పనకు చర్యలు

**– కళింగపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సహకారంతో ఆధునికీకరణ – ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి : శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సహకారంతో గార మండలం కళింగపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధునికీకరణ పనులు చేపట్టి, కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. గురువారం ఎమ్మెల్యే శంకర్ ఆరోగ్య కేంద్రంలో సందర్శించి సమకూర్చిన వసతులు, సాంకేతిక సహకారం, అమలు పనితీరు తదితర విషయాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు అందించిన సాంకేతిక సహకారం, వాటి అమలు, ఆధునిక వసతులు ఏర్పాటు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించుటకు కృషి చేస్తున్నామని అందులో భాగంగానే సామాజిక బాధ్యత కింద సంస్థల సహకారం కూడా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. లేబరేటరీ, మెడికల్ ఫార్మసీ, స్త్రీ, పురుషులు వేరువేరు వార్డులు విభజన, గర్భిణీల డెలివరీ రూమ్, ఆధునిక వసతుల కల్పన, కార్పొరేట్ స్థాయిలో వసతులు ఏర్పాటు చేయడం, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించమని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి , డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు, గార మండల తాసిల్దార్, మండల అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, కళింగపట్నం సర్పంచ్, గార మండల కూటమి నాయకులు, కళింగపట్నం గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు



**కోటబొమ్మాళి , జనవరి 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలు పశు వైద్యాధికారులు డాక్టర్ ఎల్.కిరణ్ కుమార్, డాక్టర్ ఎమ్.ప్రజ్ఞ చైతన్య లు ఆధ్వర్యంలో మండలంలో జోరుగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం మండలములోని తర్లిపేట, గంగరాం, గుంజీలోవ గ్రామాలలో జరిగాయి. ఈ మేరకు పశువులకు జ్వరము, జీర్ణ సమస్యలు, గాయాలు వంటి వాటికి చికిత్స చేస్తారు. పశుభీమా పథకం గురించి అవగాహన కల్పించారు. మొత్తంగా మండలములో సుమారు 27 పశువులకు సాధారణ చికిత్సలు, 16 పశువులకు గర్భకోశ చికిత్సలు, 8 చూడి పరీక్షలు, 1594 గొర్రెలకు మశూచి వ్యాధి నివారణా టీకాలు, 141 పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వబడ్డాయి. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాపతినిధులు పాల్గొని కరపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో , రైతు సేవా కేంద్రాల పశుసంవర్ధక సహాయకులు సత్యనారాయణ, రమణమూర్తి, భాస్కరరావులు మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి అమర్నాథ్ జన్మదిన వేడుకలు



**మునగపాక, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక క్యాంప్ కార్యాలయంలో గురువారం మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, వైసిపి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ భారీ కేకును కట్ చేసి, స్వీట్లు తినిపించి, కార్యకర్తల సమక్షంలో ఆనంద ఉత్సవాలతో గడిపారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచులు దిమ్మల అప్పారావు,ఆడారి త్రిమూర్తులు, సుందరపు తాతాజీ,బి శెట్టి గంగ అప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు,దాసరి అప్పారావు, దొడ్డి వరాహ, పెతకం శెట్టి రామ జోగినాయుడు, ఇందల సింహాచలం నాయుడు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము,మద్దాల వీరు నాయుడు, మొల్లేటి శంకర్, మల్ల కాశి సురేష్, బొడ్డేడ బుజ్జి, కాండ్రేగుల కిరణ్, బి గణేష్, మల్ల కనుమ నాయుడు, మండల వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశి బాబు,శ్రీపతి రామకృష్ణ, కర్రి మురళి,బీసెట్టి ఈశ్వరరావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.




## రథసప్తమి ఉత్సవాల భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పి...



**శ్రీకాకుళం, జనవరి 22, మేజర్‌న్యూస్:** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి రథసప్తమి ఉత్సవాల నిర్వహణలో భాగంగా, శ్రీకాకుళం నగరంలోని కె.ఆర్. స్టేడియంలో జరుగుతున్న సాంస్కృతిక వేదికల నిర్మాణం, ఎగ్జిబిషన్ స్టాల్ల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్ గారు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, ఎంట్రీ -- ఎగ్జిట్ మార్గాలు, అత్యవసర సేవల కోసం ప్రత్యేక మార్గాల కేటాయింపు, గ్యాలరీలు మరియు బారికేడ్ల పటిష్ఠత తదితర అంశాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలకు వేలాది గా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున, గ్యాలరీలు, సిట్టింగ్, బారికేడ్లను పూర్తిగా సురక్షితంగా, పటిష్ఠంగా ఉండాలని సూచించారు. 24 తేదీన జరగనున్న థమన్ మ్యూజికల్ షో వేదికను జిల్లా ఎస్పీ పరిశీలించి,ఎటువంటి లోటు లేకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా తోపులాటలు లేదా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన కిడ్స్ ప్లే ఏరియా, అమ్యూజ్?మెంట్ పార్కులు, వేదికలను జిల్లా ఎస్పీ పరిశీలించి, పిల్లల భద్రతకు ఎటువంటి లోటు లేకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్ స్టాల్లను తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను క్రమబద్ధీకరించాలని, వాహనాల రాకపోకలను సమర్థవంతంగా నియంత్రించాలని సూచించారు. భక్తులు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణ మూర్తి, డీఎస్పీ వివేకానంద, ఎస్పి ఇన్స్పెక్టర్ ఇమ్మనుయెల్ రాజు, రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్, ఆర్?అండ్?బీ తదితర విభాగాలు అధికారులు పాల్గొన్నారు.

## ఎంఈఓ గోవిందరావుకు అక్షర ప్రవీణ జాతీయ పురస్కారం



**కోటబొమ్మాళి, జనవరి 22, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి ఎంఈఓ2 డబ్బీరు గోవిందరావుకు అక్షర ప్రవీణ జాతీయ పురస్కారం లభించింది. ఆయన చేసిన అక్షర సేవలకు సాహిత్య సాంస్కృతిక తపనకు సృజనాత్మక ప్రతిభకు గుర్తించి గౌరవార్ధంగా శ్రీ శ్రీ కళా వేదిక తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ప్రాచీన కవుల వారసులచే నిర్వహించే సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవంలో ఆయనను ఘనంగా సన్మానించి పురస్కారం అందజేశారు. విజయవాడలోని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో గోవిందరావుకు ఈ పురస్కారం అందజేశారు.




# పిల్లలచే జానపాద కోలాటం

**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో పాఠశాల ప్రార్థనా సమయంలో తెలుగువారికి సొంతమైన జానపదకళ కోలాటం నృత్యం విద్యార్థినులచే ప్రదర్శింపబడినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసరి నాగ భూషణం వ్యాయామ నిర్వహణ బౌరోతు శంకరరావు, ఉపాధ్యాయులు రమేష్ కుమార్, నారాయణ రావు, బాబురావు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**– మెంటల్ హెల్త్ కౌన్సిలర్ కె.కృష్ణారావు వెల్లడి – డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్,గురుకుల ప్రిన్సిపాల్ రజనీకుమారి**




**గరుగుబిల్లి, జనవరి 22, మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చద వాలని పార్వతీ పురం మన్యం జిల్లా మెంటల్ హెల్త్ కౌన్సిలర్ కె కృష్ణారావు అన్నారు. డిస్టిక్ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం లో భాగముగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కరరావు ఆదేశాల మేరకు ఏపీఎస్డబ్ల్యూఆర్ ఈఐ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎం మీనాక్షి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠ శాల మరియు కళాశాలలో విద్యా ర్థులకు పరీక్షలు అంటే భయం పోగొ ట్టేందుకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా మెంటల్ హెల్త్ కౌన్సిలర్ కృష్ణారావు మాట్లా డుతూ విద్యార్థులు పరీక్షలు ఒత్తిడిని దృష్టిలో పెట్టుకుని ఒత్తిడి ఎలా జయించాలో, చదువుని నిర్లక్ష్యం చేసే వారి భవిష్యత్తు ఎలా ఉంటుందో కొన్ని ఉదాహరణల



తో వివరించారు. అదే విధంగా విద్యార్థు ల ముఖ్యంగా ఎప్పటి పాఠాలు అప్పుడే పూర్తి చేసుకుని క్రమంగా చదవాలని పాఠాలు డైలీ రిపీట్ చేసుకుంటూ ఉంటే జ్ఞాపకశక్తి మెరుగు పడుతుందని విద్యార్థులకు తెలియ జేశారు. గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఇష్టంతో చదివితే విషయ అవగాహన సుల భంగా వస్తుందని తద్వారా పబ్లిక్ పరీక్షల్లో అనుకున్న మార్కులు సాధించవచ్చని పేర్కొన్నారు.సమ యం వృధా చేసుకుంటూ చదువును నిర్లక్ష్యం చేసే వారిలో ఒత్తిడి క్రమంగా పెరుగుతూ ఉంటుందని చదువుని ఇష్టపడి చదివితే పరీక్షలశీటే భయం పోతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి మాట్లాడు తూ పదవతరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇష్టంతో చదవాలని ఇష్టంతో చేసే పని సులభంగా ఉంటుందని వివరించారు.ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ వి చింతాడ ఉదయకుమారి, గురుకుల పాఠశాల మరియు కళాశాల సిబ్బం ది పాల్గొన్నారు.

# 19వ సీఎంఆర్ అయిస్టా టోర్నమెంట్ రిజిస్ట్రేషన్ ప్రారంభం




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 22 మేజర్ న్యూస్ :** 19 వ ఆల్ ఇండియా సీనియర్ నేషనల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ విశాఖపట్నం ఆఫీసర్ క్లబ్ లో ఈ నెల 24న తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగును ఇందులో సుమారు 250 నుండి 300 మంది క్రీడాకారులు దేశంలో ఢిల్లీ, రాజస్థాన్, వెస్ట్ బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒరిస్సా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు ఇందులో సింగిల్స్ మెన్స్, డబల్ మెన్స్ 20 ప్లస్, 35 ప్లస్, 45 ప్లస్, 55 ప్లస్, 65 ప్లస్,70 ప్లస్ 75 ప్లస్, క్యాటగిరిలో మ్యాచులు జరుగును ఇందులో చిల్డ్రన్స్ మరియు ఉమెన్స్ టోర్నమెంట్ కూడా జరుగును మ్యాచులు ఆఫీసర్స్ క్లబ్, వాల్తేర్ క్లబ్, సెంచరీన్ క్లబ్, ఆంధ్ర యూనివర్సిటీ లో జరుగును. ఇందులో ముఖ్యంగా రేపు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఆఫీసర్స్ క్లబ్‌లో జరుగుతాయని ఈ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా టోర్నమెంట్ ఆర్గనైజర్స్ తెలిపారు ఈనెల 24వ తేదీ నుండి క్వాలిఫైయింగ్ రౌండ్స్ జరుగుతాయని టోర్నమెంట్ డైరెక్టర్ జి.సతీష్ తెలిపారు.

# ముగిసిన ఈ–నారి, సిఆర్‌పిల శిక్షణా కార్యక్రమం

**– మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు – గ్రామ ముస్తాబు కార్యక్రమం విజయవంతం చేయాలి**

**– మహిళా సంఘాల ఆర్థిక సాధికారత ప్రభుత్వ లక్ష్యం**



**గరుగుబిల్లి, జనవరి 22, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ ముస్తాబు కార్యక్రమంను ఈ నారి మరియు సి ఆర్ పి లు విజయవం తం చేయాలని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు అన్నారు.మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రభుత్వ పథకాలపై మహిళా సంఘాల సభ్యు లు మరియు ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ఈ –నారి మరియు సి ఆర్ పి లకు నిర్వహిస్తు న్న శిక్షణా కార్యక్రమం గురువారం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లాడారు.రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)ఆధ్వ ర్యంలో వెలుగు ద్వారా మండలంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను డ్వాక్రా మహిళా సంఘాలకు మరింత చేరువ చేసేందుకు ప్రస్తుతం నిర్వహి స్తున్న శిక్షణా కార్యక్రమాలు ఎంత గానో దోహదపడతాయని పేర్కొన్నారు.వెలుగు ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సాధికారత, సామాజిక అభి వృద్ధి, ఉపాధి కల్పన వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.

గరుగుబిల్లి వెలుగు క్లస్టర్ కోఆర్డి నేటర్ చందాన తిరుపతిరావు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నా రు.ఇందులో భాగంగా డ్వాక్రా మహి ళలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు, ఉన్నతి, స్త్రీ నిధి రుణాల ను పెద్ద మొత్తంలో అందజేయడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమం లో వెలుగు సి సి లు బొంగు రామి నాయుడు, తోయక చంద్ర మోహన్, వడిసాపు లక్ష్మణరావు, కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి (శాంతి),కొప్పర రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

**– ఎస్ఇ కె.మల్లిఖార్జున రావు**






**బలిజి పేట, జనవరి 22 (మేజర్ న్యూస్) :** గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తా మని ఏపీఈపి డిసిఎల్ సూపరింటెం డెంట్ ఇంజనీర్ (ఆప రేషన్) కె.మల్లి ఖార్జున రావు తెలిపారు. మండలం బర్లీ, వెంగా పురం, నారాయణపురం గ్రామాల్లో నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తొలుత బర్లీ గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో సర్పంచ్ జి.అప్పల నాయుడు పాల్గొని మాట్లాడుతూ తమ గ్రామానికి విద్యుత్ సిబ్బందిని వెంటనే నియమించాలని కోరారు. వెంగాపురం గ్రామంలో గుళ్ళపల్లి మురళి, గ్రామ నాయకులు మాట్లాడుతూ అనేక స్తంబాలు శిదిలావస్థలో ఉన్నాయని, కావున వాటిని మార్చాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ వారికి బిల్లులు వస్తున్నాయని ఫిర్యాదు చేశారు. నారాయణ పురం గ్రామ సర్పంచ్ ఎం.సన్నిబాబు మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అధిక లోడ్ కలిగి తరచూ ఇబ్బంది పెడుతున్నదని, అలాగే ఇతర సమస్యలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస? స్పందిస్తూ త్వరితగతిన గ్రామస్తుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, డీఈఈ దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ టెక్నికల్ డి.పురుషోత్తం, డీఈఈ రంగారావు, ఏఈ బలిజిపేట సింహాచలం, ఏఈ టెక్నికల్ కె.వి. కృష్ణారావు,బలిజిపేట విద్యుత్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కానిస్టేబుల్ తిరుపతి రావుకు నివాళులు అర్పించిన మంత్రి కొండపల్లి



## – పోలీసులు లాంఛనాలతో అంత్యక్రియలు

**బొబ్బిలి, జనవరి 22: మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ,తుది శ్వాస విడిచిన పోలీస్ కానిస్టేబుల్ తప్పెట తిరుపతిరావుకు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఘన నివాళులర్పించారు. మృతి చెందిన కానిస్టేబుల్ భార్య మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.తిరుపతిరావు గజపతినగరం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తూ,భోగి రోజు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. అంతిమ సంస్కారం, బొబ్బిలి మండలం, కింతలివాణిపేట పేట గ్రామంలో జరిగింది. పోలీసులు గౌరవ వందనం, లాంఛనాలు తో అంత్యక్రియలు నిర్వహించారు.



# రూ.3.90 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలిచేసిన ఎమ్మెల్యే కోళ్ల




**లక్కవరపుకోట జనవరి 22 (మేజర్ న్యూస్) :** దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూనే... కష్టాల్లో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న గొప్ప వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడు అని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు గురువారం ఎల్ కోట లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో వివిధ రోగాలు ఇబ్బందులతో భాధ పడుతున్న 7 కుటుంబాలకు చెందిన పేదలకు 3.9 లక్షలు విలువ చేసే సీఎం ఆర్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సమర్ధుడైన నాయకుడు ఉంటే రాష్ట్రం ఎలా ఉంటుందనడానికి సీఎం చంద్రబాబు పాలనే నిదర్శనం అన్నారు. చెక్కుల అందుకున్న బాధిత కుటుంబాలను ఆత్మీయంగా పలకరించారు. అనంతరం బాధితులను ఉద్దేశించి ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో ఎస్.కోట నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో రూ.3.10 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సీఎం చంద్రబాబు రాజీలేకుండా పనిచేస్తున్నారని కొనియాడారు.ఒకవైపు పరిశ్రమలు తీసుకొస్తూ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే మరోవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు అని. ప్రజల మంచి కోసం అవిశ్రాంతంగా కష్టపడుతున్న సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ (శ్రీను), పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇందుకూరి శ్రీనివాసరాజు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,క్లస్టర్ ఇంచార్జ్ కొట్యాడ ఈశ్వరరావు, జామి అప్పలనాయుడు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు స్పోర్ట్ డ్రెస్సులు అందజేత



గరుగుబిల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:పాఠశాలల్లో అమలు చేస్తున్న "ముస్తాబు"కార్యక్రమంలో భాగంగా ఏరోబిక్ డాన్స్ కు సంబంధించి అవసరమైన స్పోర్ట్ డ్రెస్సులను గుమ్మలక్ష్మీపురం మండలం రాసబడి మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు రౌతు వెంకట రమణ మాస్టారు సమకూర్చారు. ఈమేరకు కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి లు కుశలోయ వాటర్ ఫాల్స్ ప్రారంభోత్సవ కార్య క్రమం అనంతరం ఉపాధ్యాయులు రౌతు వెంకటరమణ సమకూర్చిన స్పోర్ట్ డ్రెస్సులను విద్యార్థులకు అందజేశారు.ఈసందర్భంగా విద్యా ర్థులకు ముస్తాబు కార్యక్రమంకు అవసరమైన స్పోర్ట్ డ్రెస్సులను అందజేయడం పట్ల కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర రెడ్డిలు ఉపాధ్యాయులు రౌతు వెంకటరమణను అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి, జిల్లా విద్యా శాఖ అధికారి బ్రహ్మాజీ, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు డొంకాడ రామ కృష్ణ, అరకు పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, మండల విద్యా శాఖ అధికారి బి చంద్రశేఖర్, గోయిపాక పంచాయతీ సర్పంచ్ కోరంగి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పశుగణ రంగానికి పునర్వైభవం డాక్టర్ హైమావతి



**మెరకముడిదాం జనవరి 21 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలంలో పశు వైద్య శిబిరాలు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా గురువారం పశు వైద్యాధికారిణి డాక్టర్. హైమావతి ఆద్వర్యం లో గరుగుపల్లి, బిల్లలవలస గ్రామాల్లో పశువైద్య శిబిరాలను నిర్వహించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ, పశు పోషక ఖర్చులు తగ్గింపే లక్ష్యంగా జన్మభూమి తరహాలో అదే స్ఫూర్తితో ఈ ఏడాది జనవరి 19 నుంచి 31 వరకు మండలములో అన్ని గ్రామాలలో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారిణి డాక్టరు. హైమావతి తెలియజేశారు. ఈ వైద్య శిబిరాలలో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ, మందులు పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు తో పాటు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన సదస్సులు చేపట్టడం ఈ పశు ఆరోగ్య శిబిరాల ముఖ్య ఉద్దేశమని డాక్టర్. హైమావతి అన్నారు. రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. గురువారం గరుగుబిల్లి, బిల్లలవలస గ్రామాల్లో నిర్వహించిన పశు ఆరోగ్య వైద్య శిబిరాలలో 513 పశువులతో పాటు దూడలుకు, అలాగే 2158 సన్న జీవాలకు నట్టల మందులు పట్టామని తెలిపారు. 8 పశువులకు, రెండు ఆడ దూడలకు ఎద ఇంజక్షన్లు చేయడం జరిగిందన్నారు. అలాగే 52 పశువులకు చూలి పరీక్షలు, 92 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు నిర్వహించామన్నారు. 1291 గొర్రెలకు స్లీప్ ఫాక్స్ టీకాలు,1472 కోళ్లకు ఆర్డిఫ్ టీకాలు వేసినట్లు డాక్టర్ హైమావతి తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుతం అమలు జరుగుతున్న హరిత విప్లవం గురించి, కిసాన్ క్రెడిట్ కార్డులు, మినీ గోకులాలు అమలపై అవగాహన కల్పించారు.

# ఉపాధ్యాయులు విద్యార్థినిలతో బాధ్యతగా వ్యవహరించాలి



**లక్కవరపు కోట జనవరి 22 (మేజర్ న్యూస్) :** మండలం లో వివిధ ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలలతో ఉపాధ్యాయులు బాధ్యతగా ప్రవర్తించి వారిని మంచి మార్గం లో నడిచేలా చూడాలి అని ఆలా కాకుండా విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీన్ పడాల్ హెచ్చరించారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ఆయా ప్రభుత్వ ప్రవేటు స్కూల్ల హెచ్ఎంలతో ఎస్ఐ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలను తమ పిల్లలుగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. అలా కాకుండా విపరీతమైన చేష్టలు చేసిన వారిపై పోక్సో కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. అలాగే పాఠశాలలో విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్లపై కూడా అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిల్లలపై ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడినా వదిలిపెట్టబోమని హెచ్చరించారు.ఉపాధ్యాయులు అందరు చెడ్డ వారు కాదని ప్రస్తుతం అక్కడ క్కడ జరుగుతున్న సంఘటనలు దృష్టిలో పెట్టు కొని ఈ సూచనలు చేస్తున్నామని విద్యా ర్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్ అపరిచితులతో ఎలా వ్యవహరించాలి అలాగే ప్రస్తుతం బయట జరుగుతున్న సంఘటనలు తదితర విషయాలు విద్యార్థిని లకు తెలిపే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈవోలు కూర్మారావు శ్రీనివాస రావు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు మహిళల భద్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ కె.నారాయణరావు





**రామభద్రపురం.జనవరి 22 (మేజర్ న్యూస్) :** మండలంలో జన్నివలసగ్రామాలలో తమ సిబ్బందితో పర్యటించి సైబర్ నేరాలు, మహిళల భద్రతపైబొబ్బిలి రూరల్..సి.ఐ . కె నారాయణరావు బుధవారం.పల్లె. నిద్ర అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత సైబర్ మోసాలుకు గురవుతున్నారని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విరిగా సిరస్రావనం ధరించి ప్రయాణం చేయాలని లేదంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా ఉద్యోగాలు ఇస్తానంటూ యువతని ఆకర్షించి మోసం చేసిన వారిపై తప్పనిసరిగా జాగ్రత్తగా ఉడాలని అటువంటి వారిపై వెంటనే పోలీసులు సంప్రదించాలని సూచించారు. మహిళ కూడా జాగ్రత్తగా ఉండాలని ఈ మధ్యన మహిళలు మోసాలకు గురవుతున్నారని గుర్తుచేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతేకాకుండా రోజు సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, ఉద్యోగ మోసాలు, ప్రైవేట్ చిట్ ఫండ్ మోసాలు మరియు మత్తు పదార్థాల నిరోధంపై అవగాహన కల్పించారు. ప్రజలు అప్రమత్తంతోనే మోసాలు గురికాకుండా ఉంటారని అన్నారు. అలాగే చట్టపరమైన భద్రత చర్యలను పాటించాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు ఆయా గ్రామంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్ర స్థాయి సందర్శన

**– ప్రకృతి వ్యవసాయ ప్రబందకులు ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు – సీతంపేట ప్రకృతి వ్యవసాయ ప్రబందకులు స్వర్ణలత**



**గరుగుబిల్లి, జనవరి 22, మేజర్ న్యూస్ :** సాలూరు, మక్కువ, పాచి పెంట, బలిజి పేట, వీరఘట్టం, గుమ్మ లక్ష్మీ పురం, కొమరాడ ,గరుగుబిల్లి మండలాలకు చెందిన ప్రకృతి వ్యవ సాయ కార్యకర్తలకు క్షేత్ర సందర్శ నలో బాగంగా గురువారం బంధలుప్పి గ్రామంలో లలితం గంగరాజు పొలంలో ఏటీఎం మోడల్ ,ఏ గ్రేడ్ మోడల్స్ ,రబీ డ్రై షోయింగ్ పంటలను క్షేత్ర సందర్శ నలో భాగంగా పరిశీలించారు. అదే విధముగా పంటలకు ఉపయోగక రమైన బయో ఇన్ పుట్స్ అయిన, ఘన జీవామృతం, ద్రవజీవామృతం, కాషాయలు,ద్రావణాలు గురించి ప్రత్యక్షంగా తయారు చేయించి వివరించారు. ఈసందర్భంగా కార్య కర్తలను ఉద్దేశించి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ రైతులు ఆర్ధికంగా అభివృద్ధి చెందా లంటే వివిధ రకాలైన పంటల నమునాలు రైతులు పూర్తి స్థాయి విస్తీర్ణంలో వారి యొక్క క్షేత్రాల్లో వేసుకోవడం వలన నిత్య పంట, నిత్యా ఆదాయం మరియు కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగు తుందన్నారు.

పంట మార్పిడి విధానం పాటించడం వలన ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని ఇందుకు రైతులు ఆరుతడి పంటలైన అపరాలు, నూనె గింజలు ,శ్రీపద్ధ తులు పంటలు వేసుకోవడం వలన బహుళ ప్రయోజనం కలుగుతుం దన్నారు. ఇందుకు కార్యకర్తలు అందరూ సమిష్టిగా ప్రముఖ పాత్ర పోషించవలసిన అవసరం ఉంద న్నారు. సిబ్బంది రైతులు యొక్క విస్తీర్ణంలో దేశీ వరి సాగు ఎక్కువగా చేయాలని వాటివలన కలుగు లాభాలు గూర్చి వివరించాలని సూచించడం జరిగినది. పండ్ల తోటలలో అంతర పంటలు, మిశ్రమ పంటలు, ఏర పంటలు ,సరిహద్దు పంటలు గురించి,మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులు చేస్తున్న విధానం, మరియు ఆదాయ వ్యయాలు గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో డి ఎం ఎల్ టి ప్రవీణ్ కుమార్, ట్రైనర్ లు , ఎన?ఫ?లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీమలవానివలసలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

**– అందజేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామ్మోహనరావు మాస్టారు – దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయం**

**గరుగుబిల్లి, జనవరి 22, మేజర్ న్యూస్ :** మండలంలోని శివ్వాం పంచాయతీ పరిధిలోని సీమల వానివలస గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈమేరకు ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త మరియు భగవద్గీత ఉపాస కులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మో హనరావు మాస్టారు సమకూర్చారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథ మిక ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు విద్యార్థులకు సమకూర్చిన దుప్పట్లును గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయల పోలమ్మ, రాయల పెంటయ్య,పాఠశాల ఉపాధ్యాయు లు తదితరులు పంపిణీ చేశారు. విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం అనంతరం జరిగిన సమా వేశంలో ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు కంచు మోజు రామ్మోహనరావు మాస్టారు మాట్లాడుతూ సేవా కార్య క్రమాలు చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు. అదే విధం గా విద్యార్థులు చక్కగా చదువుకుని ఇటు పాఠశాలకు అటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ స్తులు పాల్గొన్నారు.



# ఈనారీ సీఆర్పీలకురెండు రోజులు శిక్షణ: తరగాతలు : ఎంపిడిఓ యం.రత్నం





**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో "ఈ నారీ సిఆర్పిలకు రెండ రోజులు శిక్షణ కార్యక్రమంను గురువారం నిర్వహించారుఎంపిడిఓ. యం.రత్నం అన్నారు. ఈ సమావేశంలో సెర్ప్ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలు మహిళా సభ్యులు మరింత చేరువ కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ నారీ, సి. ఆర్. పి లను గుర్తించి శిక్షణా కార్యక్రమాన్ని చేపడుతుందని అన్నారు. ఈ శిక్షణ మహిళా సభ్యులు తీసుకుంటున్న రుణాలు జీవనోపాదులు వినియోగం, మన డబ్బు మన లెక్కలు , ఆరోగ్యం పోషణ , వాడుతున్న రుణాలు రికవరీలు, పుస్తక నిర్వహణ అంశాలు మరింత సమన్వయంతో విఓఏలు గ్రామాల్లో నిర్వహించేందుకు దోహదపడాలని ఏపీఎం శేషగిరి. రావు తెలిపారు. ఇందులో సి సి . శ్రీనివాసరావు . రాము సింగరాజు కరుణ అధ్యక్షులు మండలంలో అన్ని గ్రామాల విఓఎలు హాజరయ్యారు.

# ఘనంగా మిరాకిల్ అధినేత లోకం ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు

**నెల్లిమర్ల, జనవరి 22, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ విజయనగరం జిల్లా సీనియర్ నాయకులు, మిరాకిల్ సీఈవో లోకం ప్రసాద్ జన్మదినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు రవ్వా నాని, చైర్ పర్సన్ బంగారు సరోజిని సీనియర్ నాయకులు గంటా సతీష్, ఎంఎం నాయుడు, జనా ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నెల్లిమర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు లోకం ప్రసాద్ జన్మదిన



శుభాకాంక్షలు తెలుపుతూ పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అనంతరం బాలికోన్నత పాఠశాల స్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ఉచితంగా అందజేశారు. అలాగే కుసుమంచి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జేపీసీ మధు, బైరెడ్డి రాము, పాండ్రంకి మహాలక్ష్మి, భాను కాళ్ల మహేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత సైకిలు పంపిణీ



**మెంటాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని మెంటాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎన్‌కేసి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు జయతి, పోరం, ఆంద్ర, మెంటాడ, జి.టి.పేట, చల్లపేట, పాతరేగ, పెద్ద మేడపల్లి గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదివ తరగతి చదువుతున్న 185 మంది విద్యార్థులకు ఉచిత సైకిలు పంపిణీ కార్యక్రమంని చేపట్టారు. ఎన్ కే సి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు సైకిల్ పంపిని కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా బొబ్బిలి డిప్యూటీ డిఈవో కె.మోహన్ రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్కూలుకు దూర ప్రాంతాల నుండి స్కూలుకు రావడానికి మంచి గాఉపయోగపడతాయి ఆయన అన్నారు విద్యార్థులు బాగా చదివి పదవ తరగతి ఫలితాలు మంచి మార్కులు సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎన్‌కేసి సంస్థ మేనేజర్ విమల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## లోకం ప్రసాద్‌కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు



**నెల్లిమర్ల, జనవరి 22, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ విజయనగరం జిల్లా సీనియర్ నాయకులు, మిరాకిల్ సీఈవో లోకం ప్రసాద్ కి నెల్లిమర్ల నేతలు జన్మదినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు. భోగా పురం మండలం ముంజేరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లోకం ప్రసాద్ ఎఎంసి డైరెక్టర్ ఎంఎం నాయుడు, జనసేన పార్టీ నెల్లిమర్ల నగరపంచాయతీ యువజన విభాగం అధ్యక్షులు అప్పికొండ రవికుమార్, జనసేన సీనియర్ నాయకులు జనా ప్రసాద్ దుశ్శాలువతో కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సంస్థని స్థాపించి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన లోకం ప్రసాద్‌కి నిండునూరేళ్ల ఆయుస్సు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు. జనసేన పార్టీలో ఉన్నతి శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాళ్ల మహేష్, అవనాపు మురళి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు సమర్ధ వంతంగా పని చేయాలి



**తెర్లాం, జనవరి 22 (మేజర్ న్యూస్) :** మహిళా సంఘాలు సమర్ధ వంతం గా పనిచేయాలని వెలుగు ఏ.పి.ఎం. ఉమామహేశ్వర రావు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక వెలుగు సమావేశ మందిరంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు అధ్యక్షతన రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 స్వయం సహాయక సంఘాలకు ఒక సి.సి.ఎస్. పనిచేయాలన్నారు. ఆయా సంఘాలకు వెలుగు కార్యక్రమం ద్వారా నడప బడే కార్య క్రమాలు ఎస్. హెచ్.జి.సంఘసభ్యులకు సమావేశాల ద్వారా తెలియ జేయాలన్నారు. అలాగే బ్యాంకు రుణాలు మానవ అభివృద్ధి కార్య క్రమాలు సభ్యులు తీసుకున్న అప్పులు ద్వారా వివిధ రకాల జీవనోపాధి అభివృద్ధి తీసుకున్న రుణాలు శత శాతం రికవరిలు ఈ. నారీ సి.సి.ఎస్ లు కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 234 మంది ఈ నారీ సభ్యులు కు రెండురోజులు శిక్షణా తరగతులు నిర్వహిస్తారనీ ఆయన వెల్లడించారు. అలాగే ఈ నారి సభ్యులతో పాటు సి.సి.యస్‌లు పాల్గొన్నారు.

# సవర గోయిదిలో పూరి ఇల్లు దగ్ధం

### ఆదుకున్న కూటమి నాయకులు




**సీతంపేట జనవరి 22మేజర్ న్యూస్ :** సీతంపేట మండలం గోయిది పంచాయతీ సవర గోయిది గ్రామంలో సవర చంద్రమ్మ గారి పూరి ఇల్లు గురువారం అగ్ని ప్రమాదానికి గురైంది. సవర చంద్రమ్మ గారికి పాలకొండ ఎమ్మెల్యే జయక్రిష్ణ గారి ఆద్వర్యంలో సీతంపేట కూటమి నాయకులు ఇమరక పవన్, బిడ్డిక చంద్రరావు, నిమ్మక చంద్రశేఖర్, సవర సంతోష్, విశ్వనాథం,ఆనంద్ ఆర్ధిక సహాయంతో పాటు బియ్యం అందించారు.

# కలెక్టర్ నేతృత్వంలో సీతంపేటలో నేడు ప్రత్యేక గ్రీవెన్స్

### - డిప్యూటి ఎంపిడిఓ రామకృష్ణ



**సీతంపేట జనవరి 22మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి నేతృత్వంలో సీతంపేట ఐటిడిఏ,ప్రాంగణంలోని సమావేశ మందిరం లో శుక్రవారం మధ్యాహ్నం 2.00 గంటల నుండి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరగుతుందనీ ఎంపిడిఓ రామకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల నుండి అర్జీలను గౌరవ జిల్లా కలెక్టర్ వారు 2.00 గంటల నుండి స్వీకరించి,సమస్యలు తెలుసుకుంటారు. కావున అన్ని శాఖలకు చెందిన డివిజన్/మండల అధికారులు పూర్తి సమాచారంతో ఈ కార్యక్రమానికి హాజరుకావల సినదిగా తెలియ జేయడమయినది.

# చంద్రమ్మను ఆదుకున్న జనసేన నాయకులు



**సీతంపేట జనవరి 22మేజర్ న్యూస్ :** గోయిది పంచాయతీసవర గోయిది గ్రామంలో సవర చంద్రమ్మ కు చెందిన పూరి ఇల్లు పూర్తిగా గురువారం దగ్ధం అయ్యింది ఆస్థి నష్టం దాదాపు 3లక్షలు అంచనా వేశారు. ఎమ్మెల్యే జయకృష్ణ ఆదేశాల మేర కు సీతంపేట మండల జనసేన స్థానిక నాయకులు జనసేన మండల అధ్యక్షులు మండంగి విశ్వనాధం ఆధ్వర్యంలో బియ్యం. కూరగాయలు, నూనె. మరియు ఆర్ధిక సాయం 1000 అందజేశారు. సవర ప్రసాదరావు ఉపాధ్యక్షులు, రాజేష్,అరుణ్ కుమార్, విశ్వనాధం, ఆనంద్, గణేష్, తిరుమల వెంకీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కాలువ పనులకు శంకుస్థాపన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ పరిధి ఐదవ వార్డు లో గాయత్రి నగర్ కాలనీలో ఉన్నటువంటి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న కాలువ పనులను టిడిపి నాయకుడు పల్లా కొండబాబు గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆయనతోపాటు ఐదవ వార్డ్ కౌన్సిలర్ వెలమల మన్మధరావు కౌన్సిలర్స్ కడగల వెంకటరమణ కిల్లారి మోహన్రావు కొడెం విజయకుమార్ భాసూరు కాంతారావు దుంపల రమేష్ బాబు హనుమంతు తమ్మారావు నగర పంచాయతీ ఏఈ దేవి ప్రసాద్ కాంట్రాక్టర్ వెంకట నాయుడు పట్టా శ్రీను పట్టా సాయి గాయత్రి కాలనీవాసులు పాల్గొన్నారు.

# కిసాన్ డ్రోన్ యాప్ సేవలు బుకింగ్ ఇక సులభతరం

### - అన్నదాతలకు ఒకే యాప్‌లో అనేక సేవలు - మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న
### - వ్యవసాయ రంగంలో సాంకేతికతను ప్రోత్సహించేలా చర్యలు




**గరుగుబిల్లి, జనవరి 22, మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగంలో సాంకేతికతను ప్రోత్సహించే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది.రైతులు తమ పొలాల్లో పురుగుమందుల పిచికారి మరియు ఇతర అవసరాల కోసం డ్రోన్ సేవలను సులభంగా పొందేలా కిసాన్ డ్రోన్ మొబైల్ యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈనూతన యాప్ ద్వారా డ్రోన్ సేవలను బుక్ చేసుకునే విధానంపై రైతులకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించేం దుకు తగు చర్యలు చేపడుతున్నా మని మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జోత్స్న తెలిపారు. రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుండి కిసాన్ డ్రోన్ యాప్ ను నేరుగా డౌన్ లోడ్ చేసుకోవచ్చున్నారు. ఈ యాప్‌లో రిజిస్టర్ అయిన డ్రోన్ల వివరాలు మరియు వాటి యజమా నుల మొబైల్ నెంబర్లు అందుబాటు లో ఉంటాయని మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న వెల్లడించారు. ఈమేరకు అన్నదాత లు తమకు అవసరమైన ప్రాంతంలో అందుబాటులో ఉన్న డ్రోన్ నెంబర్ కు నేరుగా ఫోన్ చేసి బుక్ చేసుకోవ చ్చున్నారు.దీని ద్వారా డ్రోన్ సాంకేతి కత రైతులకు మరింత చేరువ కానుం దని పేర్కొన్నారు. కర్షకుల కోసం కిసాన్ డ్రోన్ యాప్ సేవలు బుకింగ్ పై రైతు సేవా కేంద్రాల ద్వారా అన్నదాతలకు మరింత అవగాహన కల్పించ నున్నామని వ్యవసాయ శాఖ అధికారి జ్యోత్స్న తెలిపారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు కిసాన్ డ్రోన్ యాప్ సేవలు విషయంపై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ విషయంపై రైతు సేవా కేంద్రాల అగ్రికల్చర్ అసిస్టెంట్లు లకు తగు సూచనలు సలహాలను అందజేశామని ఏవో తుమ్మనపల్లి జోత్స్న వెల్లడించారు.

# డ్వాక్రా మహిళలకు త్వరలో ఆన్‌లైన్‌లో రుణాలు మంజూరు?

### - ఇటీవల ప్రకటించిన సీఎం చంద్రబాబునాయుడు - అతివల ఆర్థికాభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం





**గరుగుబిల్లి, జనవరి 22, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున బ్యాంకులు ద్వారా రుణాలు మంజూరు చేస్తుండగా ఇకపై ఆన్ లైన్ లో రుణాలు అందిం చే సదుపాయమును తీసుకురాను న్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల ప్రక టించారు.రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో వెలుగు ద్వారా అతివల ఆర్థిక స్వావలంబన దిశగా మరియు మహిళా సాధికారతే ధ్యేయంగా ఏర్పాటు అయిన డ్వాక్రా సంఘాలకు తక్కువ వడ్డీ రుణాలు అందిస్తూ ఆర్థికంగా అండగా నిలు స్తోంది.స్త్రీనిధి, ఉన్నతి తదితర పథకాల ద్వారా ఆర్థికంగా భరోసా అందించడంతో పాటుగా...ప్రభు త్వం చేపట్టే పలు కార్యక్రమాల్లో డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం కల్పిస్తోంది.ఈక్రమంలోనే సంక్రాంతి పండుగ ముందు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలకు శుభవార్త అందిం చారు.డ్వాక్రా మహిళలకు ఆన్ లైన్ లో రుణాలు మంజూరు కోసం కొత్త యాప్ ను తీసుకురానున్నారు.కొత్త యాప్ ను తీసుకు వచ్చిన అనంతరం డ్వాక్రా సంఘాలకు త్వరలోనే ఆన్ లైన్ లో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం జరిగింది.కొత్త యాప్ అందుబాటులోకి వచ్చిన అనంతరం ఇంటి నుంచే రుణాలు చెల్లింపులు చేసుకోవచ్చు న్నారు.ఈవిధానం ద్వారా బ్యాంకుల చుట్టూ మహిళా సంఘాల సభ్యులు తిరగాల్సిన అవసరం లేకుండా సులభంగా రుణాలు పొందవచ్చు.డ్వాక్రా మహి ళలను లక్షాధికారులను చేయాలన్న లక్ష్యంతో ఇప్పటికే ఉన్నతి, స్త్రీ నిధి ద్వారా పెద్ద మొత్తంలో రుణాలను మంజూరు చేయడం జరుగుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు ఆన్ లైన్ లో రుణాల మం జూరు విషయమును ప్రకటించడం తో డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.డ్వాక్రా మహిళల కోసం కొత్త యాప్ తీసుకురావడంతో బ్యాంకులకు వెళ్లకుండానే రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడంతో పాటు పారదర్శక చెల్లింపులు చేయ వచ్చని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు పేర్కొన్నారు.వెలుగు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఏపీఎం అప్పలనాయుడు తెలిపారు.

# పద్మనాభంలో వైసీపీ సమరశంఖం : కార్యకర్తల్లో జోష్ నింపిన మజ్జి శ్రీనివాసరావు, సిరమ్మ



**విజయనగరం టౌన్, జనవరి 22, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగడితూ, ప్రజల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) పద్మనాభం మండలంలో సమరశంఖం పూరించింది. మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణ్ అధ్యక్షతన గురువారం జరిగిన విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహంగా సాగింది. పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**క్షేత్రస్థాయిలో పోరాటం: మజ్జి శ్రీనివాసరావు పిలుపు**

సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ కూరసాల కన్నబాబు, విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, ఉత్తరాంధ్ర జోన్-1 కో-ఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో గళమెత్తాలని, పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని సూచించారు. వైసీపీ ఎల్లప్పుడూ ప్రజాపక్షమేనని, ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఆపేది లేదని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.

**యువతకు స్ఫూర్తి: సిరమ్మ ప్రత్యేక ఆకర్షణ**

చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరమ్మ సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి, కార్యకర్తలను పేరుపేరుగా పలకరించి ఉత్సాహం నింపారు. వారసత్వం అంటే పదవి కాదు, ప్రజల పట్ల బాధ్యత అని తన నడవడికతో చాటారు. యువతను రాజకీయాల్లో క్రియాశీలులను చేయడంలో సిరమ్మ కీలక పాత్ర పోషిస్తున్నారు. "నాయకుడు కార్యకర్తలతో కలిసి నడిచేవాడు" అనే సూత్రంతో క్యాడర్‌ను సిద్ధం చేస్తున్నారు. భీమిలి నియోజకవర్గ యువతకు ఆమె చొరవ స్ఫూర్తిగా మారింది.

**నాయకుల ఐక్యం, భారీ హాజరు**

విశాఖ వైస్ జెడ్పీ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కె రాంబాబు, బుగత సత్యనారాయణ, తలాడ పద్మనాభం (పద్దు)తో పాటు నియోజకవర్గ మండల నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. సిరమ్మ రాకతో పద్మనాభం మండల పార్టీలో కొత్త జోష్ నెలకొందని, ఆమె కృషి పార్టీ బలోపేతానికి మంచి ఫలితాలిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## నేటి నుండిఆత్మీయ రక్షణ ఉజ్జీవ సభలు.. జామి మండలం అన్నమరాజుపేటలో నిర్వహణ

**విజయనగరం (జామి), మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా జామి మండలం అన్నమరాజుపేట గ్రామంలో జనవరి, 23, 24, 25 తేదిలలో క్రైస్తవ ఆత్మీయరక్షణ ఉజ్జీవ సభలు నిర్వహిస్తున్నట్లు అన్నమరాజు పేట యేసు క్రీస్తు ప్రార్థన మందిరం పాస్టరు మరియు జామి మండల పాస్టర్స్ ఫెల్ షిఫ్ ప్రెసిడెంటు రెవ.కోటాన డేవిడ్ బుధవారం తెలిపారు. యేసు క్రీస్తు ప్రార్ధన మందిరం సంఘ వ్యవస్థాపకులు కి.శే. రెవ. చిప్పాడ జోసఫ్ రామారావు, జామి వారి జ్ఞాపకర్ధం ప్రతి సంవత్సరం మూడురోజులు క్రైస్తవ ఆత్మీయరక్షణ ఉజ్జీవ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జామి పాస్టర్స్ మండల ఫెలోషిప్,యు.పి.యం, దేవ సేవకుల సంపూర్ణ రాత్రి ప్రార్దన సహవాసం సౌజన్యంలో కుమారులు చిప్పాడ అమృతరావు (రిటైర్డు పోలీసు అధికారి), చిప్పాడ ప్రభుదాస్ (సహాయ పౌరసంబంధాల అధికారి) విజయనగరం వారి సహకారంతో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలలో ఎస్.కోట జీసస్ ఇవాంజికల్ మినిస్ట్రీస్ ఆర్చ్ బిషఫ్ డా.రెవ.డి.ఎస్.దేవ ప్రసాద్, విశాపట్నం గ్లోరియస్ మినిస్ట్రస్ పాస్టరు చంద్రశేఖర్, అంతర్జాతీయ క్రైస్తవ ప్రసంగీకులు డా.వి.స్టీవెన్ తదితరులు వాక్య సందేశంలు అందిస్తారని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు సభలు ప్రారంభమవుతాయని, అందరికి భోజన సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సభలకు విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున క్రీస్తు ఆరాధకులు హాజరవుతారని తెలిపారు. ఈ సభలలో క్రీస్తు ఆరాధకులందరు ఆహ్వానితులేనని, పెద్ద ఎత్తున హాజరై సభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## అక్షర క్రాంతి నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

**రేపటిలోగా వాలంటీర్లు-లెర్నర్ల నమోదు పూర్తి చేయాలి : ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ**



**బాడంగి, జనవరి 22, మేజర్ న్యూస్ :** అక్షర క్రాంతి కార్యక్రమంలో భాగంగా నిరక్ష రాస్యులైన వయోజనులందరికీ చదువు నేర్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మండల అభివృద్ధి అధికారి ఎస్. రామకృష్ణ తెలిపారు. గురువారం ఓసందర్భంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల తరపున వివోఏలు, సచివాలయ వ్యవస్థ నుంచి విద్యా మరియు సంక్షేమ సహాయకులు కలిసి నిరక్షరాస్యులైన వయోజనులకు విద్య నేర్పించేందుకు చదువుకున్న వ్యక్తులను వాలంటీర్లుగా అక్షర క్రాంతి యాప్ లో నమోదు చేయిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా నిరక్షరాస్యులైన వయోజనులను లెర్నర్లుగా గుర్తించి వాలంటీర్లకు జత చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు వివోఏలు అందరూ తప్పనిసరిగా సహకరించి, సంక్షేమ మరియు విద్యా సహాయకులతో కలిసి ఈ నమోదు ప్రక్రియను రేపటిలోపు పూర్తిచేయాల్సి ఉందని పేర్కొన్నారు. కావున సంబంధిత అధికారులు ఈ కార్యక్రమాన్ని వెంటనే వేగవంతం చేసి, గడువు లోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్య ఎంతైనా అవసరం

**– రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు**



**రామభద్రపురం, జనవరి 22 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యాబోధన ఎంతైనా అవసరమని రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు విద్యార్థులకు సూచిం చారు. మండల కేంద్రంలో పూడివిధి ఎంపీపీ పాఠశాలను గురువారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల సామర్థ్యాలపై గణితం, ఆంగ్లం పాఠ్యాంశాలపై విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగారు. గుణాత్మక విద్య వలన విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రాధాన్యత సాధిస్తారన్నారు. మెరుగైన విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆర్థిక అక్షరాస్యత బాల్య విద్యా వ్యవస్థ నుంచే జరగాలని, ప్రతీ విద్యార్థి పొదుపు అలవరచుకోవాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శతశాతం ఉండాలన్నారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు. అలాగే ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన నైపుణ్యాలు సాధించడానికి 70 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నామని, ఇందులో విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు ఉపాధ్యాయులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో- 2 పెంటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలకు విశేష స్పందన



**తెర్లాం, జనవరి 22 (మేజర్ న్యూస్) :** ఈనెల 19 నుంచి జరుగుతున్న పశువైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది .గురువారం నేమలం ఉద్దవోలు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. మండల పశు వైద్య అధికారి డాక్టర్ జె నరేంద్ర డాక్టర్ ఈ అరుణకుమారి ఆధ్వర్యంలో జరిగిన పశువైద్య శిబిరంలో సాధారణ చికిత్స నిమిత్తం 191 పశువులకు చికిత్సలు అందించగా 43 పశువులకు గర్భ కోస వ్యాధి చికిత్సలు 19 పశువులకు కృత్రిమ గర్భధారణ 30 పశువులకు చూడు తనిఖీలు నిర్వహించారు .అదేవిధంగా పెద్ద పశువులకు దూడలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు అదేవిధంగా కోళ్లకు టీకాలు నిర్వహించే మొత్తం 193 మంది పాడి రైతులకు లబ్ధి చేకూరాలని శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శిబిరాన్ని పరిశీలించేందుకు తెరల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి శ్రీనివాస్ పర్యవేక్షణ చేశారు .కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మధ్య సింహాచలం ఉపసర్పంచ్ తమ్మిరెడ్డి రమణ ఆయా గ్రామాలు పెద్దలు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఓ వరం.. నాన్ భవిత కేంద్రం



**తెర్లాం, జనవరి 22 (మేజర్ న్యూస్) :** మండలంలో గల దివ్యాంగులకు నాన్ భవిత కేంద్రం ఓ వరమని మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు తెలిపారు.. గురువారం స్థానిక నాన్ భవిత కేంద్రం లో ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్. గర్భాపు అజయ్ దివ్యాంగు పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించారు .ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి త్రినాధరావు మాట్లాడుతూ ఈ కేంద్రానికి హాజరయ్య విద్యార్థులకు తగిన వైద్య పరమైన ప్రభుత్వ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగవైకల్యాన్ని అధిగమించేందుకు అవసరమైన ఫిజియోథెరపీ అందించడం వలన ఆయా విద్యార్థులకు మంచి ఉన్నత భవిష్యత్తును ఇస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా 15 మంది దివ్యాంగుల విద్యార్థులకు ఫిజియోథెరపీ అందించడం జరిగింది అన్నారు. ముఖ్యంగా దివ్యాంగులైన పిల్లల తల్లిదండ్రులు వారి బాగోగులు పైన ప్రభుత్వం అందిస్తున్న సేవలు పైన దృష్టి సారించి ఆయా సేవలను సద్విని చేసుకోవాలన్నారు .కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ గర్భాపు అజయ్ సహిత విద్య ఉపాధ్యాయులు సూర్యారావు ఉపాధ్యాయులు సూర్యనారాయణ తల్లిదండ్రులు దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బయోటెక్ పరిశ్రమ కార్మికుడు మృతి



**యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే కార్మికుడు మృతి చెందాడంటూ సహచార కార్మికుల నిరసన**

**పరిశ్రమ గేటు వద్దనే కార్మికుని మృతదేహం**

**మండలానికి చెందిన అఖిలపక్ష నాయకులు, యూనియన్ నాయకుల సమక్షంలో యాజమాన్య చర్చలు**

**మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియోతో పాటు ఉద్యోగ కల్పనకు యాజమాన్యం అంగీకారం**





**పూసపాటిరేగ, జనవరి 22, మేజర్ న్యూస్ :** బయోటెక్ పరిశ్రమకు చెందిన కార్మికుడు రామలింగ ఆచారి యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే మృతి చెందాడంటూ భారతిత కుటుంబంతో పాటు సహచర కార్మికులు కూడా కొప్పెర్ల విజయనగర్ బయోటెక్ పరిశ్రమ వద్ద గురువారం శాంతియుత నిరసన తెలిపారు. కొప్పెర్ల బయోటెక్ పరిశ్రమలో పనిచేస్తున్న రామలింగ ఆచారి కావాలనే ఒరిస్సా లో ఉన్న నవరంగపూర్ సమీపంలో ఉన్న విజయనగర్ బయోటెక్ 2 పరిశ్రమకు పంపించారని అక్కడ విధులను నిర్వర్తించే సమయంలో రామలింగ ఆచారి సరైన వైద్యం అందకపోవడం వలన గుండెపోటుకు గురై మృతి చెందాడంటూ సహచర కార్మికులంతా యాజమాన్య తీరుపై ఆక్షేపణ వ్యక్తం చేశారు. కొప్పర్ల బయోటెక్ నుంచి నవరంగపూర్ బయోటెక్ పరిశ్రమకు పంపించిన యాజమాన్యం అక్కడ సరైన వైద్య సదుపాయాలు కూడా ఉండడం లేదని, అటువంటి కార అడవిలో అనారోగ్యానికి బలైన రామలింగాచారిని కనీసం అంబులెన్స్ లో కూడా తీసుకురాకుండా బొలెరో వ్యాన్లో విజయనగరం తీసుకువచ్చేసరికి ప్రాణాలు ఆవిరి అయ్యాయంటూ కార్మికులు యాజమాన్యం తీరును తప్పుపట్టారు. మృతి చెందిన కార్మికుడు స్వగ్రామం కొప్పెర్ల అయినప్పటికీ కనీసం స్వగ్రామం కూడా తీసుకురాకుండా విజయనగరంలో విడిచిపెట్టడం ఏమిటంటు కార్మికులు మండిపడ్డారు. కొప్పెర్ల బయోటెక్ పరిశ్రమ వద్దనే కార్మిక మృతదేహాన్ని ఉంచి శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులకు మద్దతుగా తెదేపా, వైకాపాకు చెందిన నాయకులు సంఘీభావం తెలిపి మద్దతుగా నిలిచారు. టి ఎన్ పి యు సి జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు విక్రమ్ జగన్నాథం ఆధ్వర్యంలో పరిశ్రమ యాజమాన్యంతో ఎడతెరిపి లేకుండా చర్చలు జరిపారు. కార్మిక కుటుంబానికి ఉపాధి కల్పించడంతోపాటు ఎక్స్గ్రేషియా కూడా అందించాలన్నారు. అదేవిధంగా మృతుడు రామలింగా చారి భార్య సారథకు పరిశ్రమలో పర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని, కుటుంబానికి చెందిన పిల్లలకు కూడా పరిశ్రమ యాజమాన్యం ఆదుకొని కార్పోరేట్ విద్యను అందించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మిగిలిన నాయకులైన శంకర్రావు, తమ్మి నాయుడు, ప్రసాద్, సర్పంచులు సత్తిబాబు, అప్పలస్వామి, లక్ష్మీనారాయణ, రమేష్, రాజారావు, నారాయణరావులు కూడా బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఇవే డిమాండ్లపై పట్టు పట్టడంతో యాజమాన్యం పై ఒత్తిడి తీసుకువచ్చారు. మొదట యాజమాన్యం రూ.10 లక్షల పరిహారంతో పాటు పిల్లలను చదివించేందుకు సమ్మతించినప్పటికీ, కుటుంబానికి ఎటువంటి ఉపాధి కల్పించలేమని మొదటి విడత చర్చలో యాజమాన్యం చెప్పడంతో అందుకు యూనియన్ గాని బాధిత కుటుంబం గానీ సంతృప్తి చెందలేదు. దీనితో రెండో విడతలో టిఎన్టియుసి జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు విక్రమ్ జగన్నాథం సారధ్యంలో రెండో విడత చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో రోడ్డున పడ్డ ఆ కార్మిక కుటుంబానికి పరిశ్రమలో మృతుడు రామలింగ ఆచారి భార్య అయినా సారథకు శాశ్వత ఉపాధి కల్పించాల్సిందేనని జగన్నాథం పట్టుపట్టారు. అదేవిధంగా కార్మిక కుటుంబానికి ఎక్స్గ్రేషియా కింద రూ.17 లక్షలు చెల్లించడంతోపాటు మృతుడు కుటుంబ సభ్యులు ముగ్గురిని కార్పోరేట్ విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతో యాజమాన్యం దిగివచ్చి అందుకు అంగీకరించింది. అదే విధంగా మృతుడు పరిశ్రమలో పనిచేసిన కాలానికి గాను చెల్లించాల్సిన బెనిఫిట్స్ ను కూడా చెల్లించేందుకు యాజమాన్యం సమ్మతించింది. ఈ చర్చలు సమయంలోనే కార్మిక నాయకులు కూడా కార్మికుల ఒకరోజు వేతనాన్ని బాధిత కుటుంబానికి అందించేందుకు కార్మికుల సమక్షంలో ప్రకటించడంతో సమస్య సద్దుమణిగింది. పరిశ్రమలో ఎటువంటి అలజడులు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేయడంతో శాంతియుత వాతావరణంలో చర్చలు బలవంతమైనట్లు అయ్యింది.

# రాబోయే రోజులు జనసేన పార్టీదే !

: సుడా చైర్మన్ రవికుమార్

**మెలియాపుట్టి, జనవరి 22, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఒక పెద్ద పార్టీ కి అండగా నిలబడి పార్టీని గెలిపించి, మరో పెద్ద పార్టీని అదో పాతాళానికి తొక్కిన ఘనత జనసేన పార్టీ అధినేత ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కె ఖ్యాతి దక్కిందని సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ , పాతపట్నం నియోజకవర్గం జనసేన నాయకురాలు కోరికాన భవాని లు అన్నారు. గురువారం మెలియాపుట్టి కమలా కళ్యాణమండపంలో మండల జనసేన నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జనసేన పార్టీ పెద్ద పార్టీగా ఎదుగుతుందన్నారు. రాష్ట్రంలో డిప్యూటీ సీఎం చేసిన అభివృద్ధి, కార్యక్రమాలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు ,జనసేన సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు రానున్న స్థానిక ఎన్నికలలో కూటమిలో భాగముగా జనసేన పార్టీ పోటీ చేయుటకు సిద్ధంగా నాయకులు కార్యకర్తలు ఉండాలన్నారు.ప్రతి గ్రామంలో జన సైనికులు జనసేన గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జన సైనికులు గ్రామాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే మండలంలో జనసేన మండల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో సమస్యలను గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించాలన్నారు. జనసేన పార్టీ బలోపేతానికి



కృషిచేసిన జన సైనికులకు గుర్తింపు లభిస్తుంది అన్నారు. పలువురు మెలియాపుట్టిలో ఐటిడిఐ ఏర్పాటు చేయించాలని, డిగ్రీ కాలేజీ, సీసీ రోడ్లు, గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రాల అందజేశారు. అలాగే సానిపాలెం గ్రామం పేరు మార్పు చేయించాలని వెంకట్రావుతో కలిపి గ్రామస్తులు కొరికన రవికుమార్ కు, భవానీలకు వినతి పత్రం అందజేశారు. సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దుఃఖ బాలరాజు, ఏఎంసీ డైరెక్టర్ చింతల ప్రశాంత్, ప్రసాద్, సలాన అప్పలనాయుడు, చంటి, బిజెపి నాయకులు సలాన రాఘవరావు ,నక్క వెంకటరావు, చిన్ని కృష్ణ ,మణికంఠ , జఆరామ్మూర్తి, కిరణ్ ,హరికృష్ణ, శివ,జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు



**నందిగాం, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, దిమిలాడ ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ చైర్మన్ పినకాన అజయ్ కుమార్ రాంపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉండే పశువులకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అలాగే పాడి రైతులకు కాలాన కానుగుణంగా సీజనల్ వ్యాధుల కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మరియు సర్పంచ్ పినకాన జోగారావు, నాయకులు బమ్మిడి.మురళి మరియు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20తేదీ లోపు పంట నమోదు చేసుకోవాలి

– జిల్లా వ్యవసాయ అధికారి కె త్రినాధ స్వామి



**రణస్థలం, జనవరి 22, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యవసాయ అధికారి కె.త్రినాధ్ స్వామి ఈ పంట నమోదులో భాగంగా గురువారం రణస్థలం మండలం అర్జునవలస మరియు సంచాం రైతు సేవ కేంద్రాలు మరియు ప్రత్యక్షంగా రైతుల పొలంలోకి వెళ్లి ఈ పంట నమోదు ఎలా చేస్తున్నారో చూడడం జరిగింది. అలాగే రైతులందరూ కూడా ఈ రబీలో వేసిన అన్ని పంటలను కూడా పంట నమోదు ఫిబ్రవరి 20వ తేదీ లోపు చేసుకోవాలని సూచించారు. అలాగే మండలంలో ఉండే అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఈ పంట నమోదు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి .విజయభాస్కర్ మరియ గ్రామ వ్యవసాయ సహాయకులు సుకన్య మరియు నవ్య పాల్గొన్నారు.

## శ్రీనివాసరావుకు బెస్ట్ కండక్టర్ అవార్డు



**సరుబుజ్జిలి, జనవరి 22, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామానికి చెందిన కండక్టర్ సనపల శ్రీనివాసరావు ఆర్టీసీలో ఉత్తమ సేవలు అందించినందుకు బెస్ట్ కండక్టర్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును శ్రీకాకుళంలో ఆర్టీసీ కార్యాలయంలో ఆర్టీసీ ఎం.డి ద్వారకా తిరుమలరావు చేతుల మీదుగా గురువారం పొందారు. ప్రయాణికులకు ఆర్టీసీ ద్వారా సేవలు అందిస్తూ, ఆక్యుపెన్సి పెంచేందుకు కృషి చేయడం వలన ఈ అవార్డు వచ్చినట్లు ఆయన తెలిపారు. విధి నిర్వహణ అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. ఆర్టీసీ అభివృద్ధికి ఉద్యోగులు తన వంతు కృషి చేసిన బాధ్యత ఉందన్నారు. ఇది అందరి విజయంగా భావించాలన్నారు. దీంతో శ్రీనివాసరావుకు తోటి ఉద్యోగులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## దేశానికి ప్రమాదకరమైన చట్టాలను రద్దు చేయాలి

– వచ్చే నెల ఫిబ్రవరి 12న జరిగే




**నరసన్నపేట, జనవరి 22, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యాలి. సిఐటియు నరసన్నపేట కమిటీ పిలుపు. దేశానికి ప్రమాదకరమైన చట్టాలను రద్దుచేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు వై చలపతిరావు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ప్రమాదకరమైన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మె విజయవంతం చేయాలని తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 49 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లు గా తీసుకువచ్చి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలపై నిర్బంధ మోపుతోందన్నారు. దాంతో కార్మికులు తీవ్రంగా నష్టపోయి శ్రమ దోపిడీకి గురవుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలో వందరోజుల మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీని నీరుగాడ్చేందుకు విబిజి రాంజీ చట్టం అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. విద్యుత్ సవరణ చట్టంతో రైతు లకు అన్యాయం జరుగుతుందన్నారు. బోర్లకు మోటర్లు పెట్టి రీఛార్జ్ పద్ధతిని అమలు చేయాలని చూడడం దుర్మా ర్గం అన్నారు. వ్యవసాయ విత్తన చట్టం విత్తనాల కొనుగో లు రైతు పండించిన పంటను పెట్టిన పెట్టుబడి ఆధారం గా అమ్మకాలు కాకుండా కార్పొరేట్ సంస్థలు చెప్పిన పద్ధ తులు అమ్మకాలు కొనుగోలు చేయాల్సి పరిస్థితి ఏర్పడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రజా వ్యతిరేక చట్టా లను రద్దు చేయాలని ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వతిక సమ్మెలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గుండ కుటుంబానికి మాజీ మంత్రి ధర్మాన పరామర్శ



**శ్రీకాకుళం, జనవరి 22, మేజర్‌న్యూస్:** మాజీమంత్రి గుండ అప్పలసూర్య నారాయణ ఇటీవల కాలం చేసిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు గురువారం పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిని, వారి తనయులను ఓదార్చారు. అప్పల సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

## లచిత్రలేఖన పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులు





**నరసన్నపేట, జనవరి 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని దేశవానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రతిభ చాటారు.డిసెంబర్ 28 వతేదీన నెల్లూరులో అమీర్ ఆర్ట్ అకాడమీ డ్రాయింగ్ కాంపిటీషన్లో దేశవానిపేట విద్యార్థులు మానస, సౌమ్యశ్రీ, సంజయ్, రాధిక, బెహరా సంజన, బొమ్మాలి మౌనిక లకు గోల్డ్ మెడల్స్/సర్టిఫికెట్స్ సాధించారు. విద్యార్థులకు శిక్షణ అందించిన చిత్రలేఖన ఉపాధ్యాయులు జవ్వాది రాజేష్ కుమార్ కి ఆచార్య పురస్కార అవార్డు లభించింది. విద్యార్థులను, చిత్రలేఖన ఉపాధ్యాయులను దేశవానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాదరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## దేశం సీనియర్ నేత బైరాగి నాయుడ్ని కలసిన సుడా చైర్మన్ కోరికాన



**కొత్తూరు, జనవరి 22, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలం తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఆగతముడి భైరాగినాయుడు ను జనసేన నేత సుడా చైర్మన్ కోరికాన రవికుమార్ , పాతపట్నం నియోజకవర్గం నాయకురాలు కోరికాన భావానీ కుంటి భద్ర గ్రామం లో ఆయన స్వగృహం లో బుధవారం మర్యాద పూర్వకం గా కలిశారు. కొత్తూరు మండలం జనసేన కార్యకర్తలు సమావేశం లో కోరికాన దంపతులు పాల్గొన్నారు. మండలంలో గల సమస్యలు రాజకీయ పరిస్థితులు పై సమావేశం లో చర్చించారు. సమావేశం అనంతరం కోరికాన దంపతులు కుంటిభద్ర వెళ్లి సీనియర్ నాయకులు ఆగతముడి భైరగినాయుడు ని కలిశారు. కొద్దిసేపు మాటా మంతి మాట్లాడు కొన్నారు. నియోజకవర్గం లో తమకు సహాయ సహకారం సలహాలు ఇవ్వాలని కోరికాన దంపతులు కోరినట్లు తెలిసింది. ఆయన తో సహా మండల కమిటీ అధ్యక్షులు దొంపాక జయరాజ్, తదితరులు ఉన్నారు. ఈ కలయిక సాధారణమైన రాజకీయ చర్చకు దారితీసింది.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- డిఆర్‌డిఎ అధికారులు




**మునగపాక, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు వసంతలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సంఘాల నుండి ఈ నారీ మరియు సి ఆర్ పి లకు 3 వ రోజు శిక్షణా కార్యక్రమం నకు డి ఆర్ డి ఎ అనకాపల్లి నుండి డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ , ( ఐబీ) రమణ, మరియు డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్, (బ్యాంకు లింకేజీ) కుమారస్వామి, అసైన్మెంట్ ప్రాజెక్ట్ మేనేజర్, చంద్ర కళ హాజరై మాట్లాడుతూ ఈ నారీ లకు మరియు సి ఆర్ పి లకు శిక్షణ తీసుకున్న తరవాత. మీరు గ్రామ సంఘం, స్వయం సంఘాల సభ్యులకు మీరు చాలా ఉపయట్నగ పడాలని, సంఘ సభ్యులు ఆర్థికాభివృద్ధి , పుస్తక నిర్వహణ, డిజిటల్ మట్సబైల్ నిర్వహణ, మన డబ్బులు మన లెక్కలు, పై అవగాహన కల్పిస్తూ సంఘా సభ్యులు మరింతగా జీవనోపాది కార్యక్రమలలో తీసుకున్న ఋణాలు పెట్టుబడి పెట్టి పెద్ద పెద్ద వ్యాపారాభివృద్ధి కార్యక్రమాలు చేసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన విదంగా ప్రతి మహిళా లక్షాదికారి కావాలనే సంకల్పంతో పని చెయ్యాలని ఈ ఈ నారీ మరియు సి ఆర్ పి వ్యవస్థ తీసుకురావడం జరిగిందని డి ఆర్ డి ఎ అధికారులు శిక్షణ కార్యక్రమం వచ్చిన ఈ నారీ మరియు సి ఆర్ పి లకు తెలియజేయుడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎం బాలరాజు సీసీ లు, వేణు,. శ్రీను,. నాగమన్నాయి,.అనురాధ,. మోదీ నాయుడు, వెంకట లక్ష్మి, పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు క్రీడ సామాగ్రి పంపిణీ




**దేవరాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి దివ్య ఆశీస్సులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. సాయి సేవా సమితి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మండలంలోని పెదనందిపల్లి, వాలాబు, పాత వాలాబు, రేగుల బంద, బుచ్చంపాలెం గ్రామాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. రావాడ శశిభూషణరావు, జోన్ ఇంచార్జ రవిశంకర్ మాట్లాడుతూ ఈ క్రీడా సామాగ్రితో ఆడటం వల్ల పిల్లలు జ్ఞాపకశక్తి, చురుకుదనం ఏకాగ్రత పెరిగి ఆనందంతో జీవితం సాగిస్తూ చదువులపై మరింత దృష్టి పెట్టగలుగుతారని అన్నారు. ముఖ్యంగా గిరిజన దూర ప్రాంతాల్లోని పిల్లలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ పిల్లలందరికీ భగవంతుడు సుస్థిరమైన ఆరోగ్యం, ఆనందో ప్రకాశవంతమైన భవిష్యత్తును ప్రసాదించాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి చిన్న కన్నబాబు, పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్ లో 37వ జాతీయ రహదారి భద్రతా అవగాహనా సదస్సు కార్యక్రమం



**పాయకరావుపేట, జనవరి 22, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు భారత జాతీయ రహదారి ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో డ్రైవర్ లకు మరియు విద్యార్థులకు రహదారి భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ వెంకట్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ జాతీయ రహదారి పై ప్రయాణించేటప్పుడు భద్రతా ప్రమాణాలు పాటించాలని,నిర్దిష్ట ప్రదేశాలలో నిర్ణీత వేగంలో మాత్రమే ప్రయాణించాలని,మత్తు పదార్ధాలను సేవించి వాహనాలు నడుపరాదని పవర్ పాయింట్ ద్వారా కొన్ని వీడియోలు చూపించి తగు సూచనలు చేశారు.అనంతరం విద్యార్థులు మరియు డ్రైవర్స్ తో భద్రతా ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ మొహమ్మద్ ఆలీ, జాతీయ రహదారి ప్రాధికార సంస్థ అధికారులు నాగేశ్వరావు, సత్యరాజు, నూనె శ్రీనివాస్, కిరణ్, కృష్ణ, సత్యన్నారాయణ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కాలువ సంఘం కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన



**మునగపాక, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక చెరువు కాలవ సంఘం కమ్యూనిటీ హాల్ కి స్థానికఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎం పి టి సి గ్రాండ్ 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు, గురువారం మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, ఎంపీటీసీ సూరిశెట్టి రాము కొబ్బరికాయ కొట్టి గురువారం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ బొడ్డెడ అప్పలనాయుడు, ఆడారి గణేష్, బొడ్డేడ వెంకట సూర్యనారాయణ, దాడి చందర్రావు, వెలగా జగన్నాథం,చెరువు కాలువ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు పాటిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ ఉండదు

**మునగపాక, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలో మునగపాక లో ఉన్న సెక్షన్ పరిధిలో ఉన్నటువంటి పాటిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి శిరసపల్లి గ్రామానికి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కరెంటు సప్లై ఉండదని కసింకోట డివిజన్ డి ఈ పి మురళి కృష్ణ తెలిపారు, సబ్ స్టేషన్ మైంటనైన్స్ పనులు నిమిత్తం కరెంటు నిలుపుదల చేస్తున్నామని అన్నారు, పాటిపల్లి సబ్ స్టేషన్ మీద ఉన్నటువంటి వెంకటాపురం మరియు తోటాడ మూలపేట, నారాయడుపాలెం మరికొన్ని గ్రామాలకు ఏజీయల్ కరెంటు శుక్రవారం ఉండదని డిఈపి మురళీకృష్ణ తెలిపారు,దీనిని గ్రామ ప్రజలందరూ తెలుసుకొని సహకరించవలసిందిగా కోరారు, డివిజన్గమనించ వలసిందిగా కోరుచున్నాము. మునగపాక ఏపీ ఈపీడీసీఎల్ ఏఈ ఎస్ జగదీష్, లైన్ ఇన్స్పెక్టర్ రవి, తెలిపారు.

## ఘనంగా కొత్తపెంట, సీతంపేట గ్రామాల్లో తీర్థాలు

- ఉత్సాహంగా ఎడ్ల పరుగు ప్రదర్శనలు



**దేవరాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపెంట, సీతంపేట గ్రామాలలో అమ్మవారి తీర్థాలు ఘనంగా జరిగాయి. కొత్తపెంట గ్రామంలో పైడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవ సందర్భంగా జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన రసవత్తరంగా జరిగాయి. ఈ ప్రదర్శనను తిలకించేందుకు మండల నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు భారీ నగర బహుమతులను అందజేశారు. అంతకు ముందు అమ్మవారిని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు ఉదయం నుంచి భక్తి శ్రద్దలతో అమ్మవారి మొక్కులను తీర్చుకున్నారు. అలాగే గ్రామంలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం జరిగింది. అనంతరం పలు సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. గ్రామాల్లో తీర్థాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సినిమా షూటింగ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**రావికమతం, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలో మచ్చవానిపాలెం లో గురువారం ప్రారంభించిన సినిమా షూటింగ్ పూజ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్ రాజు పాల్గొన్నారు. నాగులపల్లి శీను నిర్మిస్తున్న చీన్ టపాక్ డుం డుం సినిమాకు సంబంధించి కొన్ని ఈ గ్రామం లో తీసేందుకు చిత్ర యూనిట్ ఇక్కడ కు వచ్చింది. వై ఎన్ లోహిత్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రంలో శుభం ఫేమ్ గవిరెడ్డి శ్రీను హీరోగా, హీరోయిన్ గా బ్రీగాడసాగ నటిస్తున్నారు. ఈ సినిమా విజయవంతం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండనాయుడు, మాజీ ఎంపిటిసి బంటు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేల్పులవీధి గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు



**అనకాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన, 171 సంవత్సరాల సుదీర చరిత్ర కలిగిన వేల్పులవీధి శ్రీ గౌరీ పరమేశ్వరి మహోత్సవం ఈనెల 24 తేదీ శనివారం అత్యంత వైభవంగా పండుగను నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం వేల్ఫుల వీధి మహిళలందరూ ఇంటి వద్ద తయారుచేసిన వివిధ రకాల పిండి వంటలను తయారుచేసి అమ్మవారికి సమర్పించేందుకు సారె ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించాము. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ గరికి వెంకట్రావు, సెక్రటరీ నానేపల్లి రవి, కోశాధికారి పోతల రమణ, ఉత్సవకమిటీ సభ్యులు, వేల్పుల వీధి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## పొత్తికడుపులో నుంచి మడతపడిన పేగులు తొలగింపు



**అరకులోయ, జనవరి 22, మేజర్‌న్యూస్:** అరకులోయ వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, జనరల్ సర్జన్ డాక్టర్ లగుడు.రాము ఇద్దరు గిరిజనుల పొత్తికడుపులో నుంచి మడత పడిన పేగులను విజయవంతంగా తొలగించారు.కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్న ఇద్దరు గిరిజనులకు స్థానిక ఏరియా ఆసుపత్రిలో గురువారం శస్త్ర చికిత్స చేసి కడుపులో నుంచి మడత పడిన పేగులను తొలగించి ప్రాణాపాయం నుంచి గట్టెక్కించారు.ముందుగా అరకులోయ,డుంబ్రిగుడ మండలాలకు చెందిన కొర్రా. రమేష్ (37) తాంగుల.నారాయణ(40) లకు వైద్య పరీక్షలు నిర్వహించి గిరిజనులిద్దరూ పేగుబ్బరం వ్యాధితో బాధపడుతున్నట్టు డాక్టర్ లగుడు.రాము నిర్ధారించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, జనరల్ సర్జన్ డాక్టర్ లగుడు. రాము పనితీరును అ నోట ఈ నోటా తెలుసుకున్న బాధిత గిరిజనులు డాక్టర్ ను ఆశ్రయించి తమ బాధలను చెప్పుకొని కాపాడాలని అభ్యర్థించారు.దీంతో సమస్యలను క్షుణంగా తెలుసుకున్న డాక్టర్ ఏరియా ఆసుపత్రిలో శస్రచికిత్స చేసి ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టే పేగులను తొలగించి ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. బాధిత గిరిజనుల ప్రాణాలకు ఎటువంటి ముప్పు లేదని, వారిద్దరు సురక్షితంగా ఉన్నారంటూ డాక్టర్ రాము విలేకరులకు తెలిపారు. ఈ ఆపరేషన్ లో మత్తు డాక్టర్ అప్పారావు,వైద్య సిబ్బంది రాజకుమారి, రాంబాబు, అభిలాష, మసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధికి పాల్పడితే సహించం



**డుంబ్రిగుడ, జనవరి 22, మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీ పోతంగిలో చేపట్టిన అభివృద్ధి పనులను కొంతమంది చోట నాయకులు తాము చేపట్టినట్లు రాజకీయ లబ్ధికి పాల్పడడం సరికాదని సర్పంచ్ వెంకటరావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో పాలకవర్గ సభ్యుల సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతుంటే నాయకులు వారి వ్యక్తిగత ప్రచారానికి బయలుగుడలో సోలార్ విద్యుత్తుతో తాగునీటి సౌకర్యం కల్పించామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైన తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఆయన ఖండించారు. రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికను రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు ఉప సర్పంచ్ జగ్గునాయుడు, సభ్యులు నాయుడు, అప్పలస్వామి, గాసి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బైకు ఢీ పలువురికి గాయాలు

**డుంబ్రిగుడ, జనవరి 22, మెజర్‌న్యూస్:** మండలంలోని కించుమండ సంతబయలు జాతీయ రహదారి సమీపంలో బైకును ఆటో ఢీ కొంది ద్విచక్ర వాహనదారుడికి గాయాలవ్వగా, ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. స్థానికుల సాయంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

## సర్కారు స్థలాల సంరక్షణకు విశ్వం ఫౌండేషన్ వినతి



**అరకులోయ, జనవరి 22, మేజర్‌న్యూస్:** అరకులోయ పరిసరాల్లోని ప్రభుత్వ భూములను కాపాడాలని విశ్వం ఫౌండేషన్ పాలకులు, అధికారులకు విజ్ఞప్తి చేసింది. అరకులోయ మండల కేంద్రం పరిసర ప్రాంతాల్లోని సర్కారు స్థలాలు అన్యాక్రాంతమవుతున్న దృష్ట్యా వాటిని తక్షణమే సంరక్షించాలని విశ్వం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యూనివర్స్, సభ్యుడు కాశ్మీ క్రేస్ ఇటీవల అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఎటువంటి అర్హతలు లేని కొంతమంది అనర్హులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నట్టు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.దీంతో సమగ్ర సర్వే జరిపి ప్రభుత్వ భూములను గుర్తించాలని స్థానిక మండల రెవెన్యూ అధికారికి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక రెవిన్యూ సిబ్బంది ఆక్రమణకు గురైన భూములను గుర్తించే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు.

## జనసేన వైపు దేశం నేతలు చూపు ?

**కొత్తూరు, జనవరి 22, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం తెలుగు దేశం పార్టీ కి చెందిన ముఖ్య కార్యకర్తలు జనసేన పార్టీ వైపు చూస్తున్నట్లు వార్తలు విన్పిస్తున్నాయి. మండల కేంద్రమైన కొత్తూరు లో జనసేన నేతలు సుడా చైర్మన్ కోరికాన రవికుమార్, ఆయన సతీమణి పాతపట్నం నియోజకవర్గం నాయకురాలు కోరికాన భావానీ నేతృత్వం లో నిర్వహించిన కార్యకర్తలు సమావేశం కొంతమేరకు విజయవంతమైందని ఆ పార్టీ వర్గాలు వెల్లడిస్తూన్నాయి. కోరికాన రవికుమార్ కార్యకర్తల సమసవేశంలో చేసిన ప్రసంగం కొంత మేర ఉత్తేజ పరిచింది. సమావేశానికి హాజరైన కొంతమంది కార్యకర్తలు మండలం చేపట్టిన రోడ్లు, మురుగు కాలువలు గత కొన్ని రోజుల నుండి నిలిచి పోయాయాని సమావేశంలో ఏకరువు పెట్టడం గమనార్హం. ఏడాది గడుస్తున్న సిర్సువాడ కుంటిభద్ర పంచాయితీ రోడ్డు నేటి వరకు పూర్తి కాలేదని , అదేవిధంగా శ్రీకాకుళం ఆర్ అండ్ బి రోడ్డు లో యస్ సి బాలుర హాస్టల్ రోడ్డు, మురుగు కాలువలు పనులు అర్ధంతరంగా నిలిచి పోయాయన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఈ రోడ్డు పనులకు ఇంతవరకు బిల్లులు కాకపోవడం వలన పనులు చేపట్టడం లేదని విశ్వాస నీయ వర్గాల సమాచారం. ఇప్పటికే మండలంలో తెలుగు దేశం పార్టీ రెండుగా చీలిపోయింది. రెండు వర్గాలను సమన్వయం చేయడం లో ఎమ్మెల్యే విఫలం చెందారన్న విమర్శలు బాహటం గా విన్పిస్తున్నాయి. కార్యకర్తలను ఎమ్మెల్యే పట్టించు కోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ సమయంలో తెలుగు దేశం పార్టీ వీడి జనసేన లో చేరితే మంచిదన్న భావం కార్యకర్తల్లో వ్యక్తమౌతోంది. ఇప్పటికే కొంతమంది దేశం ముఖ్య కార్యకర్తలు జనసేన నేత సుడా చైర్మన్ కోరికాన రవికుమార్ తో టచ్ లో ఉన్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం.జనసేన లో చేరేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్న వారితో రవికుమార్ సంప్రదింపులు జరుపుతున్నారని తెలిసింది. వీరు కాకుండ వైసీపీ పార్టీ కి చెందిన వారు కూడా జనసేన లోనికి చేరేందుకు సిద్దపడుతున్నట్లు తెలిసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలుగు దేశం పార్టీ కి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు బావిస్తున్నారు.

# పాడి పరిశ్రమతో రైతులకు లాభదాయకం

**– ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్**



**ఆమదాలవలస, జనవరి 22, మేజర్‌న్యూస్:** పాడి పరిశ్రమ అభివృద్ధి చెందితే రైతులకు నిరంతరం ఆదాయం ఉంటుందని ఆమదాలవలస ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. రైతుల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పాల ఉత్పత్తులు, కోళ్ల పెంపకం గొర్రెలు, కోళ్లు, పశు పోషణ ద్వారా నిరంతర ఆదాయం ఉంటుందన్నారు. వేదాలలో వివరించిన, శాస్త్రాల్లో తెలియజేసిన సారాంశం ఒక్కటేనని అన్నారు. పశువులకు వచ్చే వ్యాధులను వేదాల్లో చెప్పినట్లు చికిత్స కన్నా నివారణ మేలని, అదే సైన్స్ అయితే వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలన్నారు. గత వైసిపి ప్రభు త్వం కేంద్రం ఇచ్చిన 60 శాతం నిధులను 36 పథకాలకు వినియోగిస్తున్నట్లు వివరించి రాష్ట్రం జత చేయా ల్సిన 40 శాతాన్ని అందించలేదని విమర్శించారు. అన్ని విభాగాలకు కలిపి 75 వేల కోట్ల రూపాయలను వైసిపి ప్రభుత్వం దారి మళ్లించిందని గుర్తు చేశారు. వీటన్నింటినీ సవరణ చేసుకొని కూటమి ప్రభుత్వం పశు ఆరోగ్య శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ఆధునిక పశుపోషణ పద్ధతులు రైతులు ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. పశు బీమా పథకాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆముదాలవలస పరిధిలో పశువులు మృతి చెందితే బీమా సౌకర్యం 126 మందికి అందించటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది రైతులకు మేలు చేసే ఆర్థికంగా నష్టపోకుండా మరణించిన పశువులకు భీమా సౌకర్యం కల్పించిన ఘనతకు కూటమి ప్రభుత్వాన్నిదేని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏడి, పశుసంవర్ధక శాఖ జెడి, ఏడి నారాయణరావు, కె.వికే శాస్త్రవేత్త బాలకృష్ణ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం, సమతుల్య పోషకాహారం, వ్యా ధుల నివారణ, నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. ముందుగా ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు, అలాగే మేలు జాతి పశువులను ఎంపిక చేసి నిర్వాహక రైతులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతాసాగర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, పశు వైద్య సిబ్బంది, రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఏఆర్ ఎసలకు అభినందనలు

**- జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా**



**అనకాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** పదోన్నతి అనేది బాధ్యతను పెంచుతుందని, నూతన హోదాలో మరింత అంకితభావంతో పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకాంక్షించారు. ఇటీవల ఏఆర్ ఎసలుగా పదోన్నతి పొంది, అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వు విభాగంలో బాధ్యతలు స్వీకరించిన 8 మంది అధికారులు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్పీకి పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ గారిని కలిసిన వారిలో డి.పి. పైడినాయుడు, కె.జె.ప్రకాష్, డి.తాతం నాయుడు, ఎం.బ్రహ్మ, కె.ఎన్.మూర్తి, బి.వై.నాయుడు, ఎల్.సన్యాసినాయుడు, ఎం.ఎ.నయూమ్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఉన్నతాధికారుల మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లా పోలీసు వ్యవస్థ బలోపేతానికి సహకరించాలని కోరారు. తమపై నమ్మకంతో పదోన్నతి కల్పించినందుకు, తమను అభినందించినందుకు ఏఆరసలు ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బాల్య వివాహాల నిరోధంపై అవగాహన

**దేవరాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** బాల్యవివాహాలు చేయడం



చట్టరీత్యా నేరమని యువతకి 18 సంవత్సరాలు, యువకునికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్. కళ్యాణి అన్నారు. మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర్ వికాసం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర టిడిపి కార్యాలయంలో

**- మండల టిడిపి అధ్యక్షులకు శిక్షణా తరగతులు**



**మునగపాక, జనవరి 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురు, శుక్రవారాలలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల టిడిపి అధ్యక్షులకు శిక్షణ తరగతులను కేంద్ర కార్యాలయ కార్యదర్శి, ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి, మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ లు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు ఈ శిక్షణ తరగతులను నాలుగు విడతలుగా విభజించి మొదట విడత ఎమ్మెల్సీ టిడి జనార్ధన్, రెండో విడత ఎమ్మెల్యే బంధాల అశోక్ కుమార్, మూడో విడత బ్యాచ్కు పరుచూరి ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, స్టేట్ ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన ల ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2040 విజన్ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దశ దిశ నిర్దేశంగా ఉండాలని, రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చెంది, రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు, ఆంధ్రాలో పలు కంపెనీలను నిర్మించి దేశంలోనే అత్యున్నత స్థానంగా ఆంధ్రప్రదేశ్ను ఉంచాలని ప్రణాళికలు చేస్తున్నారు.

## నేడు నర్సీపట్నం పరిసర కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు నిలిపివేత



**నర్సీపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మరియు పరిసర ప్రాంతంలో నేడు కొన్ని ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ కోరారు. నర్సీపట్నం సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ మరియు చెట్ల కొమ్మల క్లియరెన్స్ పనుల నిమిత్తం 23-01-2026 (శుక్రవారం) ఉదయం 8:00 గంటల నుండి 10:00 గంటల వరకు శారద నగర్, ఆర్టీసీ కాంప్లెక్స్, నర్సీపట్నం మెయిన్ రోడ్డు, పెద బొడ్డేపల్లి, సుబ్బరాయుడుపాలెం, చెట్టుపల్లి, ధర్మసాగరం ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది. కావున వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించవలసినదిగా ఈ ఈ రామకృష్ణ కోరారు.

## చెట్టుపల్లిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు అరెస్టు



**నర్సీపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్:** చెట్టుపల్లి గ్రామ శివారులో ఏడుగురు పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్ వారి వద్ద నుండి 6500 క్యాష్ సీజ్ చేయడం జరిగినదిలి నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పేకాట జరుగుతుందనే సమాచారం పై నర్సీపట్నం రూరల్ ఎస్సై పి రాజారావు వారి సిబ్బంది కలిసి పేకాట ఆడుతున్న వారిపై రైడ్ చేసి, ఏడుగురు వ్యక్తులు ను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 6500 క్యాష్ మరియు పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని రూరల్ ఎస ఐ పి రాజారావు తెలిపారు.

## నేడు ఆర్ ఇ సి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ



**రావికమతం, జనవరి 22 , మేజర్‌న్యూస్:** మండల కేంద్రం నుంచి గుడ్డిప వరకు ఉన్న ఆరిసి రోడ్ అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కేఎసన్ రాజు భూమి పూజ చేస్తున్నారని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు తెలిపారు. ఆరు కిలోమీటర్ల పొడవున్న ఈ రోడ్డు అభివృద్ధికి మూడు కోట్లు రూపాయల నిధులు పూర్తి అయ్యాయని టెండర్ తో పాటు అన్ని రకాల అనుమతులు పూర్తి కావడంతో పనులు ఎమ్మెల్యే ప్రారంభించనున్న రని ఆయన చెప్పారు ఈ కార్యక్రమాన్ని టిడిపి కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

## రెవిన్యూ, హోంమంత్రిని కలిసిన విఆర్వోల సంఘం ఉపాధ్యక్షుడు శంకర్



**దేవరాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత ను వీఆర్వోల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్లె శ్రీరామ్ మూర్తి, రాష్ట్ర వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతల శంకరరావు గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. శంకరరావు మాట్లాడుతూ వీఆర్వోలు ఈ ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ కు వివరించినట్లు వెల్లడించారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వీఆర్వో సంఘం అధ్యక్షుడు శశిధర్, జిల్లా డివిజన్ అధ్యక్షుడు పెదబాబు, జిల్లా జనరల్ సెక్రెటరీ చినసాయుడు, తదితరులు ఉన్నారు.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

**- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



**నర్సీపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం: నిరుపేదల ఆరోగ్యానికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. గురువారం నర్సీపట్నంలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆరఫ్) చెక్కులను ఆయన తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం సహాయనిధి ఆపద్బాంధవిలా నిలుస్తోందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన బాధితులకు సత్వరమే సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంపిణీ చేసిన చెక్కుల వివరాలు నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం మండలాలకు చెందిన లబ్ధిదారులకు దాదాపు రూ. 4.50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. నర్సీపట్నం శారదానగర్?కు చెందిన చిన్నారి వాగ్దేవి వైద్యం కోసం మంజూరైన రూ. 3,45,679/- చెక్కును అందజేశారు. మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన శెట్టి దేముడుకు రూ. 36,327/- చెక్కును అందించారు. మాకవరపాలెంకు చెందిన రుత్తల రామాయమ్మకు రూ. 31,843/- విలువైన చెక్కును అందజేశారు. నాతవరం మండలం డి. ఎర్రవరం గ్రామానికి చెందిన రొంగలి నూకాలతల్లికి రూ. 36,084/- చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండలం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, మాకవరపాలెం మండలం పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు నాయుడు, దుర్గా మల్లేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ జంపన నాగేంద్ర రాజు స్తానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అధికారులు సమస్యలు పరిష్కరించాలి



**మెలియాపుట్టి, జనవరి 22, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలో గ్రామాలలో సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ రాణా ఈశ్వరి అన్నారు. గురువారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు ప్రగతి గురించి వివరించారు. విద్యాశాఖ పై ఎంఈఓ ఎం పద్మనాభరావు మాట్లాడుతూ. ఎస?స్సి పరీక్షలలో శత శాతం ఫలితాలు సాధన కొరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు .అలాగే అక్షర ఆంధ్ర కార్యక్రమములో భాగముగా నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కరజాడలో భూముల రీ సర్వే తప్పులతో కూడిన పాసుబుక్కులు ఇచ్చారని వాటిని సరిచేసి పాసుబుక్కులు అందజేయాలని , కరజాడ పాఠశాలకు కాంపౌండ్ వాల్, మరుగుదొడ్లు నిర్మించాలని ఎంపీటీసీ కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పీ నరసింహ ప్రసాద్, డిటి రాము, ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, వైస్ ఎంపీపీ ఎస్ ఆది నాయుడు, ఎస్సై రాజేష్, అధికారులు ,ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## నేడు ఆమదాలవలసలో మెగా రక్తదాన శిబిరం

### – ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, జనవరి 22, మేజర్‌న్యూస్:** టిడిపి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం ఆమదాలవలస రైల్వే ఓవర్ బ్రిడ్జి డౌన్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం ప్రాణదాతతో సమానమని, రక్తం దానం చేయడం వలన ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు యువత ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు.

## రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో పోటీలు




**అరకులోయ, జనవరి 22, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్విజ్,డిబేట్ ఎలక్ట్రిషన్ లలో గురువారం పోటీలు నిర్వహించారు. "నేషనల్ ఓటర్స్ డే" సందర్భంగా మండల రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను విద్యార్థినులకు తెలియజేస్తూ వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు.ఓటు హక్కు విలువల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ వివరించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేస్తామని పట్టాసి. చలపతిరావు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పట్టాసి. శంకర్రావు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ మత్స్యరాజు, వైస్ ప్రిన్సిపల్ కె.శశి కుమార్, డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు కే.ధర్మారావు, డాక్టర్ స్వర్ణలత కె.బాలరాజు, నాగేశ్వరరావు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ క్విజ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**రావికమతం, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలో మ మరుపాక మోడల్ స్కూల్ కి చెందిన ఆరవ తరగతి విద్యార్థి కే చైతన్య రాష్ట్రస్థాయి స్పెల్ బి పోటీలకు ఎంపిక అయ్యారని ప్రిన్సిపల్ సునీల్ తెలిపారు. స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇంగ్లీష్ మాధ్యమంపై మండల స్థాయి, జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో చైతన్య ప్రతిభ కనబరచడంతో జోనల్ స్థాయి పోటీలకు చైతన్యను నిర్వాహకులు ఎంపిక చేశారు. గురువారం విశాఖపట్నంలో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారని ఆయన చెప్పారు.

## వ్యాసరచన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



**రావికమతం, జనవరి 22, మేజర్‌న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి వ్యాస రచన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన ఈ పోటీలలో మండలంలో 9 జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో అచ్యుతమ ప్రతిభ కనబరిచిన మురిపాక మోడల్ స్కూల్ కి చెందిన డి హేమశ్రీ, రావికమతం జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన కె భార్గవి లను జిల్లా స్థాయి పోటీలకు పంపుతున్నామని ఎంఈఓ బ్రహ్మాజీ తెలిపారు. అలాగే డిబేట్ కాంపిటీషన్లో టి అర్జాపురం హైస్కూల్ కు చెందిన కె నాగమణి,చిన పాచిల హై స్కూల్ కు చెందిన ఎం చైతన్యలక్ష్మిలు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసేమని చెప్పారు

## నిబంధనలు పాటించని దుకాణంలో ఎరువులు అమ్మకాలు తాత్కాలికంగా నిలిపివేత

### – వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుబ్రమణ్యం



**రావికమతం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు పాటించని రావికమతం ఈశ్వర జనరల్ స్టోర్స్ లో తాత్కాలికంగా ఎరువులు అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశామని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుబ్రమణ్యం తెలిపారు. మండలంలో ఆరు ఎరువుల దుకాణాలు, నాలుగు సహకార సంఘాలలో ఎరువులు నిల్వలు రికార్డులు నిర్వహణ గురువారం మండల అగ్రికల్చర్ అధికారి రమేష్ బాబుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దుకాణాల్లో అమ్మకం బిల్లులపై రైతుల సంతకాలు లేవని, ధరల పట్టిక చీకట్లో ప్రదర్శించారని గుర్తించారు. వీటిని సవరించుకోవాలని ఆదేశించారు లేనియెడల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

## ఆర్టీసీ ఎండీ ని కలిసిన జిల్లా ఎస్పీ



శ్రీకాకుళం,జనవరి 22 మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమల రావు గురువారం ఉదయం శ్రీకాకుళం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పన తదితర అంశాలపై చర్చించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేస్తున్న కృషిని ప్రశంస్తు జిల్లా ఎస్పీని ఆర్టీసీ ఎండీ అభినందించారు.

మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

## ఫుల్ అడిషనల్ ఛార్జి సివిల్ జడ్జి కుమారి ఎస్ వాణి



**కోటబొమ్మాళి, జనవరి 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు మేరకు , కోటబొమ్మాళి లో "తేదీ 14.03.2026 న జరిగే "జాతీయ లోక్ అదాలత్" ను సద్వినియోగం చేసుకోవాలని ఫుల్ అడిషనల్ ఛార్జి సివిల్ జడ్జి కుమారి ఎస్.వాణి తెలియజేసారు. ఆమె మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన కేసులు పరిష్కరించుకోవాలని, రాజీయే రాజమార్గం అని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించబడునని, ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని, రాజీయే రాజమార్గమని, రాజీకి వీలైనన్ని ఎక్కువ కేసులును జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని అతను తెలియజేశారు. అలాగే లోక్ అదాలత్ లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్ట ఫీజు కూడా వాపసు ఇవ్వబడునని ఆమె తెలియజేశారు.

## ఇంటర్ స్టేట్ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రామ్ కు డిగ్రీ కళాశాల విద్యార్థి




**అరకులోయ, జనవరి 22, మేజర్‌న్యూస్:** మై భారత్ ఆధ్వర్యంలో తమిళనాడులో జరగనున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్ఛ్సేంజ్ ప్రోగ్రాం ఈనెల 27 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన తృతీయ సంవత్సర బి ఎ విద్యార్థి వి.దినేష్ కుమార్ హాజరుకానున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ తెలిపారు.ఇటువంటి యూత్ ఎక్ఛ్సేంజ్ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు వివిధ రాష్ట్రాల సాంప్రదాయాలు,సంస్కృతులపై అవగాహన కలుగుతుందని ఆయన చెప్పారు. ఎన?స?స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.నాగబాబు,వై. విజయలక్ష్మి ,ఎం.అనిత కుమారి మాట్లాడుతూ విద్యార్థికి ఇది ఒక సదవకాశం అన్నారు, ఇటువంటి సదవకశాన్ని కల్పించిన మై భారత్ విశాఖపట్నం డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావుకు కృతజ్ఞత తెలియజేస్తూ విద్యార్థుల్లో మరింత జ్ఞాన సముకపార్జనకు ఇటువంటి ఎక్ఛ్సేజ్ ప్రోగ్రామ్స్ ఎంతగానో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రెడ్డి వారి గుండాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం



**పరవాడ, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో వెలిసిన రెడ్డి వారి పేరంటాలు గుండాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు దంపతులు, మాజీ జడ్పిటిసి పైలా జగన్నాథ రావు, సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్క రామ నాయుడు అమ్మవారిని దర్శించుకొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని పరవాడ పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేసి, ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ గుండాలమ్మ తల్లి తీర్థ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ, అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నాను అని తెలిపారు. తీర్థ మహోత్సవం సందర్భంగా అదేరోజు సాయంత్రం ఆలయం వద్ద పలు సంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా చిడతలు, తప్పెడు గుళ్ళు, తాడిపెద్ద గరిడి వంటి సంస్కృత కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదే విధంగా కనులు మిరుమిట్లు గొలిపే బానిసంచా కాల్పులతో అంగరంగ వైభవంగా తీర్థ మహోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పైల రామచంద్రరావు, డి ఎం ఎల్ నాయుడు,మాజీ ఆర్.ఈ. సి.ఎస్ చైర్మన్ చల్ల కనకరావు,బొద్దపు చిన్నారావు, పైల పోతు నాయుడు, వర్రీ హరి, బోద్దపు అయ్యబాబు, పైలా రాధాకృష్ణ,చుక్క గోపి,రెడ్డి ఏర్ని నాయుడు (పాలు), రెడ్డి వెంకి నాయుడు,రె డ్డి వెంకటరావు,రెడ్డి గోపి, రెడ్డి ఏర్ని నాయుడు,రెడ్డి చిన్న, రెడ్డి నాగేష్, రెడ్డి రామారావు,ెండ్డి రాధ కృష్ణ,రెడ్డి రమేష్,రెడ్డి కొండ బాబు, రెడ్డి వారి కుటుంబ సభ్యులు,భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్సవాలు సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు

**- 8 వేదికలలో ఉత్సవాలు - అన్నివేదికల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు - భారీగా తరలిరానున్న ప్రజలు - వాహనదారులకు సూచనలు - ప్రత్యేక పార్కింగ్ స్థలాల ఏర్పాటు - ఆంక్షలు కు సహకరించాలని ప్రజలకు సీపీ విజ్ఞప్తి**

**క్రైం బ్యూరో, జనవరి 22, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విశాఖ ఉత్సవాల సందర్భంగా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విశాఖలో ఎనిమిది వేదికలలో ఈ ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా విశాఖ ప్రజల తో పాటు ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా ఉత్సవాలు నిర్వహించే వేదికల సమీపంలో ఎటువంటి ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా ఉండేందుకు విశాఖ పోలీసులు పలు సూచనలు చేయడం జరిగింది. ఈనెల 24 నుంచి 31 వరకు భారీగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆర్కే బీచ్, గోకుల్ పార్క్ , రుషికొండ బీచ్, సాగర్ నగర్ బీచ్, భీమిలి బీచ్, ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్, సన్ ఇంటర్నేషనల్ స్కూల్ గ్రౌండ్, సెంట్రల్ పార్క్ ల వేదికగా ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమాలకు ప్రముఖ రాజకీయ నాయకులు, గాయకులు, సంగీత దర్శకులు, యాంకర్స్, నృత్య కళాకారులు, మొదలగువారు హాజరుకానున్నారు. వాటిని వీక్షించడానికి వేలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు విశాఖపట్నం పోలీసులు పలు సూచనలు చేశారు. ఆర్కే బీచ్ కు వచ్చే వాహనదారులందరూ నోవోటల్ హోటల్ ఎదురుగా ఉన్న సి పెరల్ వద్ద గల మూడు పార్కింగ్ ప్రదేశాలలో , ఆల్ ఇండియా రేడియో జంక్షన్ దాటిన తరువాత ఉన్న ఏ పి ఐఐ సి గ్రౌండ్ లో ప్రవేశించి తమ వాహనాలు పార్కింగ్ చేసుకొనవలెనని పోలీసులు తెలియజేశారు. ఏ పి ఐఐ సి గ్రౌండ్ లో పార్కింగ్ చేసిన తరువాత వారు విశ్వప్రియ ఫంక్షన్ హాల్ గుండా కాలినడకన బీచ్ రోడ్డుకు చేరుకొనవలెనని పేర్కొన్నారు. బీచ్ రోడ్లకు సాయంత్రం 4 గంటల నుండి వాహనాలు అనుమతించబడవని స్పష్టం చేశారు. పార్క్ హోటల్ జంక్షన్ వైపు నుండి వచ్చే వాహనదారులందరూ తమ వాహనాలను జీవీఎంసీ డచ్ హౌస్ పార్క్, నావెల్ డిఫెన్స్ క్వార్టర్స్ రోడ్డు, ఈస్ట్ పాయింట్ కాలనీ రోడ్ మొదలగు ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకొన వలెనని తెలియజేశారు. సాయంత్రం నాలుగు గంటల నుండి ఎటువంటి వాహనాలను బీచ్ రోడ్లోనికి అనుమతించబడవని పేర్కొన్నారు. ఆర్కే బీచ్ ఎన్టీఆర్ విగ్రహం జంక్షన్ నుండి ఆర్కే బీచ్ మీదుగా పార్కు హోటల్ వరకు ఎటువంటి ఆటోలు, ట్రావెల్ బస్సులను సాయంత్రం నాలుగు గంటల నుండి అనుమతించబడవని తెలిపారు. వాహనాల రద్దీని బట్టి ఆల్ ఇండియా రేడియో జంక్షన్ వద్ద, బీచ్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం జంక్షన్ వద్ద, నోవటల్ హోటల్ జంక్షన్ వద్ద, పంది మెట్ట జంక్షన్ వద్ద, ఎన్సిబి జంక్షన్ వద్ద, పార్కు హోటల్ జంక్షన్ ల వద్ద డైవర్షన్ ఇవ్వబడునని పేర్కొన్నారు. గోకుల్ పార్క్ లో జరుగుతున్న ఈవెంట్ కు వచ్చే వాహనదారులందరూ నోవటల్ ఎదురుగా ఉన్న సి పెరల్ వద్ద గల మూడు పార్కింగ్ ప్రదేశాలలోఎన్ సి బి జంక్షన్ నుండి ఫిషింగ్ హార్బర్ వరకు ఉన్న రోడ్డులో తమ వాహనాలను సింగిల్ లైన్ లో పార్క్ చేసుకొని రావలెనన్నారు. బీచ్ రోడ్ లో ఎన్టీఆర్ జంక్షన్ నుండి ఎన్ సి బి జంక్షన్ వరకు , ఎన్ సి బి జంక్షన్ నుండి ఎన్టీఆర్ జంక్షన్ వరకు రోడ్డుపైన ఎటువంటి వాహనాలను నిలుపుటకు అనుమతించబడదన్నారు. ఈనెల 25న ఉదయం 9 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్లో నిర్వహించనున్న రంగోలి కాంపిటీషన్ లో పాల్గొననున్న స్త్రీలందరూ వారి యొక్క వాహనాలను ఎదురుగా ఉన్న ఆంధ్ర యూనివర్సిటీ బి గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకోవలెనన్నారు. ఈనెల 29 నుంచి 31 వరకు మూడు రోజులపాటు పిఎంఆర్డిఏ సెంట్రల్ పార్క్ నందు నిర్వహించనున్న ఫ్లవర్ షోకు వచ్చు ఫోర్ వీలర్ వాహనదారులు దగ్గర్లో గల ఫుడ్ కోర్ట్ పార్కింగ్ స్తలంలో పార్కింగ్ చేసుకొనవలెనన్నారు. ద్విచక్ర వాహనదారులందరూ ఎల?సి బిల్డింగ్ దగ్గర్లో గల పార్కింగ్ ప్రదేశంలో పార్కింగ్ చేసుకొనవలెనని చెప్పారు.రుషికొండ బీచ్ కి వచ్చే వాహనదారులు వారి వాహనాలను హెలిపాడ్ రోడ్డు, డీఈసి వైపు వెళ్లే రహదారులలో పార్కింగ్ చేసుకొనీ వలెనన్నారు. అలాగే కోనసీమ రుచులు అనే హోటల్ వెనుక గల ఖాళీ ప్రదేశంలో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేసుకొనవలెనని పేర్కొన్నారు.సాగర్ నగర్ బీచ్ కు వచ్చే వాహనదారులందరూ బీచ్ కు వెళ్లేదారిలో ఎడమవైపున ఉన్న ఖాళీ ప్రదేశంలో తమ వాహనాలను పార్కింగ్ చేసుకొనవలెనని తెలియజేశారు. ఈనెల 28న అలాగే 29న ఉదయం 10 గంటల నుండి సన్ ఇంటర్నేషనల్ బీచ్ క్యాంపస్ నందు నిర్వహిస్తున్న కుకింగ్ కాంపిటీషన్ లో పాల్గొనే వారందరూ వారి యొక్క వాహనాలను అదే కాలేజీ గ్రౌండ్లో ఎడమవైపున గల పార్కింగ్ లో పార్క్ చేసుకొనవలెనన్నారు. విశాఖ ఉత్సవ్ సందర్భంగా భీమిలి బీచ్ కు వచ్చు వాహన దారులకు సూచనలు చేశారు. విజయనగరం, తగరపువలస నుండి వచ్చు కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు భీమిలి ఫూట్ బాల్ గ్రౌండ్, సెయింట్ ఆన్స్ స్కూల్ గ్రౌండ్, బిపిసిఎల్ పెట్రోల్ బంక్ ఎదురుగా గల ఖాళీ స్థలం మరియు లైబ్రరీ గ్రౌండ్ లలో పార్క్ చేసుకోవలెనన్నారు. ఆనందపురం, భీమిలి క్రాస్ రోడ్ నుండి వచ్చు కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు భీమిలి యోగా ఆశ్రమం వద్ద తమ యొక్క వాహనాలు పార్క్ చేసుకోవలెనన్నారు.. విశాఖపట్నం నుంచి బీచ్ రోడ్ లో వచ్చు కార్లు,ద్విచక్రవాహనాలు, ఆటోలు భీమిలి ఏపీఆర్ స్కూల్ నేరెళ్లవలస కాలనీ వద్ద గల సి వేవ్స్ అపార్ట్ మెంట్ ముందు గల జీవీఎంసి పార్క్ , దేవాదాయ శాఖ ఖాళీ స్థలం లో వాహనాలు పార్క్ చేసుకోవలెన్నారు. విశాఖపట్నం నుంచి బీచ్ రోడ్డు మీదుగా వచ్చు ఆర్టీసీ బస్సులు ఏపీ ఆర్ స్కూల్ వద్ద టర్న్ చేసుకోవలెనన్నారు. భీమిలి క్రాస్ రోడ్డు మీదుగా భీమిలి వచ్చు ఆర్టీసీ బస్సులు చిన్న బజార్ మీదుగా భీమిలి కొత్త బస్ స్టాండ్ వద్దకు వెళ్ళి టర్న్ చేసుకోవలెనని పేర్కొన్నారు. భీమిలి బీచ్ రోడ్డు మీదగా శ్రీకాకుళం, విజయనగరం వెళ్ళు వాహనదారులు నేరెళ్లవాలస కాలనీ, నరసింహస్వామి టెంపుల్, చిన్న బజార్ మీదగా భీమిలి క్రాస్ రోడ్డుకు చేరుకొనవలెనన్నారు. ప్రజలందరు పై సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించి మన విశాఖ నగరంలో జరుగుతున్న విశాఖ ఉత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# నూతన నూకాలమ్మ ఆలయ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ నిర్మాణ పనులను గురువారం మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పరిశీలించారు. ముందుగా ఎమ్మెల్యే కొణతాల నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా పురోహితులు, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కొణతాల త్వరలోనే పునః ప్రారంభం కానున్న అమ్మవారి దేవాలయం పనులను, మరియు అమ్మవారి నూతన దేవాలయ ప్రారంభోత్సవం నకు మిగిలి ఉన్న పనులను మరియు త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో చేయవలసిన పనులను, జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి,, ఏపీ ఈపీడీసీఎల్ డి ఇ కి, జీవీఎంసీ డిఈ కి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను మరియు ధర్మకర్తలు సూరే సతీష్, పొలిమేర ఆనంద్, దాడి రవికుమార్, మజ్జి శ్రీనివాసరావు, కాంద్రేగుల రాజారావు,వడ్డాది మంగ మరియు కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్, ఏఈ లు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడిన వారికి ఉత్తమ ప్రతిభ..

**- ప్రతిభకు ప్రోత్సాహంగా 203 మందికి పోలీసులకు రివార్డులు**

**- సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా సీపీ శంఖబ్రత బాగ్చి - ఖాకి యూనిఫాం వేసుకున్న ప్రతి ఒక్కరు ప్రజలు రక్షణ కోసమే పని చేయాలి : సీపీ**

**విశాఖ క్రైం, జనవరి 22, మేజర్‌న్యూస్:** నగర పోలీసు శాఖలో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ విశేష ప్రతిభ కనబరిచిన సిబ్బందికి విశాఖ నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఘన గుర్తింపు అందజేశారు. సిబ్బంది సంక్షేమంతో పాటు వారు అందించిన సేవలకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలనే లక్ష్యంతో గురువారం నిర్వహించిన క్రైమ్ సమీక్ష సమావేశంలో గత నెల ఉత్తమ ప్రతిభ కనబరిచిన 203 మంది సిబ్బందికి రివార్డులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు అందజేశారు. హోం గార్డు స్థాయి నుంచి సర్కిల్ ఇన్?స్పెక్టర్ స్థాయి అధికారుల వరకు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఈ రివార్డులకు ఎంపికయ్యారు. ప్రతి నెల ప్రతిభ ఆధారంగా సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా విధుల్లో మరింత సమర్థత పెంపొందించడంతో పాటు తోటి సిబ్బందికి ప్రేరణ కల్పించడమే ఈ విధాన ఉద్దేశమని సీపీ పేర్కొన్నారు.సంక్షేమంతో పాటు ప్రోత్సాహమే దిశ నగర పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి సేవలను గౌరవిస్తూ, వారి కృషికి తగిన గుర్తింపు ఇవ్వడం ద్వారా పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని సీపీ స్పష్టం చేశారు. సిబ్బంది ఉత్సాహం పెరిగితే ప్రజలకు అందే సేవల నాణ్యత కూడా మెరుగుపడుతుందన్నారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు నగరం గుండా అక్రమంగా రవాణా అవుతున్న గంజాయిని స్వాధీనం చేసుకున్న పలు కేసుల్లో కీలక పాత్ర పోషించిన సిబ్బందికి ఈ రివార్డులు అందజేశారు. మత్తు పదార్థాల నిర్మూలనలో చూపిన అప్రమత్తతను ఉన్నతాధికారులు ప్రశంసించారు. చోరీ కేసుల పరిష్కారంలో ప్రతిభచోరీకి గురైన సొత్తు, ఇతర విలువైన వస్తువులను త్వరితగతిన రికవరీ చేసి నిందితులను అరెస్టు చేసిన పలు కేసుల్లో విశేష ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు లభించింది. వేగవంతమైన దర్యాప్తుతో నేరస్తులను పట్టుకున్న తీరు ప్రశంసనీయమని అధికారులు తెలిపారు. సాంకేతికతతో నేరస్తుల వేట ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి పేరు మోసిన నేరస్తులను అరెస్టు చేసిన కేసుల్లో పనిచేసిన సిబ్బందికి రివార్డులు అందజేశారు. సైబర్ నేరాల దర్యాప్తులో ప్రతిభ చూపిన సిబ్బంది సేవలు నగర పోలీసు శాఖకు గర్వకారణంగా నిలిచాయి. ?సిబ్బందిలో ఉత్సాహం వెల్లువ పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు అందజేయడంతో సిబ్బందిలో కొత్త ఉత్సాహం వెల్లువెత్తింది. సీపీ స్వయంగా తమ ప్రతిభను గుర్తించడం పట్ల సిబ్బంది కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత అంకితభావంతో విధులు నిర్వహిస్తామని తెలిపారు. సురక్షిత విశాఖ దిశగా అడుగులు అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరాన్ని మరింత సురక్షితంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీపీ డా. శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పరమావధిగా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

## • మరొకరికి తీవ్ర గాయాలు

**భీమిలి, జనవరి 22, మేజర్‌న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది.పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాలు ఇలా....విజయనగరం జిల్లా మహారాజుపేట ప్రాంతం నుండి కె సంజీవరావు(24) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో విజయనగరం వెళ్తున్నాడు.ఈ క్రమంలో మోదవలస జంక్షన్ వద్ద ఓ ప్రైవేటు కాలేజీకి వెళ్తున్న ఎం.విజయరామ్(19) అనే విద్యార్థిని ఎక్కించాడు.ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో రఘు ఇంజినీరింగ్ కాలేజ్ వద్దకు చేరుకునేసరికి ముందున్న కారును అధిగమించే క్రమంలో రోడ్డుపై పడ్డారు.దీంతో పక్కనుండి వెళ్తున్న లారీ సంజీవరావు తలపై నుండి వెళ్లడంతో సంఘటన స్థలం వద్దే దుర్మరణం చెందగా విజయరామ కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ పోలీసులు మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తీవ్ర



గాయాలైన విజయరామును ఓ ప్రైవేటు ఆసుపత్రికి అంబులెన్సులో తరలించారు.భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిల్లలు ను కఠినంగా శిక్షిస్తున్న ఓ ప్రైవేట్ విద్యాసంస్థ



**ఆనందపురం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో ఉన్నటువంటి ఓ ప్రైవేట్ విద్యాసంస్థలో పిల్లలను కఠినంగా శిక్షించడం వెలుగులోనికి వచ్చింది. ఎప్పటికప్పుడు అధికారులు పాఠశాల యాజమాన్యాలకు విద్యార్థులపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దని , వాళ్లను శారీరకంగా శిక్షించవద్దని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కొన్ని విద్యాసంస్థలు పట్టించుకోవడం లేదు. గురువారం ఆనందపురం ప్రాంతంలో ఉన్నటువంటి ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో విద్యార్థులను గంటల తరబడి ఎండలో మోకాలు వేయించిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. పిల్లలను ఎంతో ఆప్యాయంగా చూసుకునే తల్లిదండ్రులు, పాఠశాలల్లో కూడా తమ పిల్లలను అదే రీతిలో చూసుకుని, మంచి విద్యను అందిస్తారనే నమ్మకంతో పాఠశాలకు పంపిస్తున్నారు. కానీ యాజమాన్యాలు మాత్రం పిల్లల పై విపరీతమైన ఒత్తిడిని పెంచుతూ , వాళ్లని మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా శిక్షిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు స్పందించి, ఇటువంటి విద్యాసంస్థలపై తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.

# గ్రామ పారిశుద్ధ్యం పై శిక్షణా కార్యక్రమం

**ఆనందపురం, జనవరి 22, మేజర్‌న్యూస్:** గ్రామ స్థాయిలో పారిశుద్ధ్యం మెరుగుపరచడం, ప్రజలలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ అభివృద్ధి అధికారులకు మూడు రోజుల నివాస శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆనందపురం మండలం వెల్లంకి గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమంలో ఆనందపురం, పద్మనాభం, భీమిలి, పెందుర్తి మండలాలకు చెందిన గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచడంలో ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం 21 నుండి 23 తేదీల వరకు వెల్లంకిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో నిర్వహించబడుతోందని చెప్పారు గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య లోపాల నివారణ, గ్రామీణ స్థాయిలో అమలు వ్యవస్థను బలోపేతం చేయడం, అలాగే ఐవిఆరస్ ద్వారా ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాన్ని



మెరుగుపరచడం ఈ శిక్షణా కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ఇమర్షన్ మరియు హ్యాండ్స్-ఆన్ శిక్షణ ద్వారా పాల్గొనేవారికి ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణను జిల్లా వనరుల కేంద్రం లో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్, ఫీల్డ్ ట్రైనింగ్ కోఆర్డినేటర్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి వచ్చిన ట్రైనర్స్ శిక్షణ అందించారు.

# బొలెరో వ్యాన్ బోల్తా పడి ముగ్గురుకి గాయాలు

**ఆనందపురం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వ్యాన్ బోల్తాపడి ఎడమవైపు తిరగబడిన ఘటనలో ముగ్గురు కార్మికులు గాయపడ్డారు. బొలెరో వ్యాన్‌లో ముగ్గురు కార్మికులు లోడు వేసుకుని ఆనందపురంలోని ఆర్టీవో ఆఫీస్, హోటల్ చందన సమీపంలో ఫర్నిచర్ కంపెనీకి పనుల నిమిత్తం వెళ్లారు. అక్కడ ప్లైవుడ్ మెటీరియల్?ను దించి తిరిగి అదే బొలెరో వ్యాన్?లో కంపెనీకి బయలుదేరారు. డ్రైవర్ ఐఏఎం పక్కదారి నుంచి కొంత దూరం వెళ్లి అదుపుతప్పి ఎడమవైపు తిరగబడింది. ఈ ప్రమాదంలో వ్యాన్ వెనుక భాగంలో ప్రయాణిస్తున్న కార్మికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిలో ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ ప్రమాదంలో గాయపడిన వారు కొండపేట, తగరపువలస గ్రామాలకు చెందిన ముగడ రామునాయుడు, ముగడ కృష్ణ, ఎన్. రామకృష్ణగా గుర్తించారు. వీరిలో ముగడ రామునాయుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయనను గీతం ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై ముగడ రామునాయుడు కుమారుడు ముగడ కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం సీఐ వాసునాయుడు కేసు నమోదు చేశారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం హెడ్ కానిస్టేబుల్ కృష్ణకు కేసును అప్పగించారు.



# కొత్తవలస, కిరండల్ కె కె లైన్ ను విశాఖ డివిజన్ లోనే ఉంచాలి

## - సిపిఐ డిమాండ్

విశాఖపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్: అనేక సంవత్సరాల పాటు రైల్వే జోన్ సాధన సమితి పోరాటం ఫలితంగా విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ అభివృద్ధికి అధిలోనే ఆటంకాలు కల్పిస్తున్నారని రైల్వే జోన్ సాధన సమితి సభ్యుడు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం పైడిరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె రెహమాన్ లు విమర్శించారు. కె కె లైన్ ని విశాఖ డివిజన్ లోనే ఉంచాలని డిమాండ్ చేస్తూ గురువారం విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరిరువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల సాధనలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు మరోసారి చేతులెత్తేశారని, ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా కూటమి ఉన్నప్పటికీ విశాఖ డివిజన్ లో కెకె లైన్ ఉంచడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్ర ప్రజల దీర్ఘకాలిక డిమాండ్, విభజన చట్టం హామీ కూడా విశాఖ రైల్వే జోన్ అని అందుకు తాజా తార్కాణం. కీలకమైన కొత్తవలస- కిరండూల్ లైన్ (కేకే లైన్) లేకుండానే విశాఖ రైల్వే జోన్ కేంద్రం ఏర్పాటు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో ఒరిస్సా ప్రయోజనాలకే కేంద్ర ప్రభుత్వం పట్టం కట్టిందని, అత్యధిక రాబడినిచ్చే కేకే లైన్ లేకుండానే విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కేంద్రం ఖరారు చేసిందని, ఈమేరకు గతంలో వెలువడిన ప్రకటనను ధృవీకరిస్తూ రైల్వే శాఖ ఈ నెల 6న అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని, ప్రముఖ పర్యాటక ప్రాంతమయిన అరకులోయతో సహా అత్యధిక రాబడినిచ్చే కేకే లైను ఒరిస్సాలోని రాయగడ కేంద్రంగా ఏర్పాటు చేయనున్న కొత్త డివిజన్లో చేర్చడం. భువనేశ్వర్ కేంద్రంగా ఉన్న తూర్పు కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి వస్తుందని ప్రకటించిందని,దాంతో కొత్తగా ఏర్పడే విశాఖ రైల్వే డివిజన్ రాబడికి భారీగా గండి పడినట్టేనని తక్షణమే రేపు ఫిబ్రవరి 2 వ తేదిన పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో కెకె లైన్ విశాఖ లైన్ ఉండేటట్లు ఉత్తరాంధ్ర పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్సులు కె సత్యనారాయణ, పి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు ఎం డి బేగం, కె వనజాక్షి, ఎం మన్మధరావు, ఆర్ శ్రీనివాసరావు, ఎన్ నాగభూషణం, సి ఎన్ క్షేత్రపాల్, పార్టీ నాయకులు జి కాసులరెడ్డి, పి ఎస్ పద్మ, ఎ దేముడమ్మ, బి పుష్పలత, ఎస్ కె సల్మా,పడాల గోవింద్, గుడాల రాంబాబు, జయ, కె లక్ష్మణరావు, ఎం శ్రీనివాసరావు, కె తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఏఎంలో అంతర్జాతీయ సదస్సు




**విశాఖపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఐ ఐ ఏ ఎం ఆడిటోరియం లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ గ్లోబల్ పర్స్పెక్టివ్స్ అనే కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమము లో ముఖ్య అతిధి గా ప్రొఫెసర్ ఎం జగన్నాధ రావు, పూర్వ వైస్ ఛాన్సలర్, అది కవి నన్నయ్య యూనివర్సిటీ రాజముండ్రి, గౌరవ అతిధి గా ప్రొఫెసర్ ఎస్ వి సుధాకర్, పూర్వ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ యూనివర్సిటీ , శ్రీకాకుళం, విశిష్ట అతిధి గా డాక్టర్ ఓ. నరేష్ కుమార్ సి ఈ ఓ సింబియాసిస్ ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ సుంకరి రవీంద్ర ఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ కు హాజరుఅయ్యారు ఈ కార్యక్రమము లో ముఖ్య అతిధి ప్రొఫెసర్ జగన్నాధం విద్యార్థులను, అధ్యాపకులను కాన్ఫరెన్స్ కు వచ్చిన వారిని ఉద్దేశించి ప్రసంగించారువివిధ కళాశాలకు చెందిన నేషనల్ మరియు ఇంటర్నేషనల్ విద్యార్థులు, అధ్యాపకులు సుమారు 200 మంది పాల్గొన్నారు.